


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 06-03-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 150 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# పురపాలక ఎన్నికలతో టీడీపీ కథ ముగిసిపోతుంది



- విశాఖ భూముల్ని చంద్రబాబు గద్దలకు కట్టబెడితే.. మేం పేదలకు పంచుతున్నాం
- విశాఖను భూ రాబందులు, కబ్జాలు లేని నగరంగా మార్చాలన్నదే సీఎం జగన్ లక్ష్యం
- ఉత్తరాంధ్ర ద్రోహులను విశాఖలో అడుగు పెట్టనివ్వొద్దు
- ఏబీసీడీ.. అంటే, ఆల్ బేవర్స్ అండ్ చీటర్స్ డెకాయిట్స్ పార్టీ తెలుగుదేశం.
- ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ విశాఖకు వచ్చి తీరుతుంది
- రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి, మంత్రులు కన్నబాబు, అవంతి

విశాఖపట్నం : పురపాలన సంఘం కార్పోరేషన్ ఎన్నికల తరువాత తెలుగుదేశం కథ ముగిసిపోతుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం తిమ్మాపురంలోని అతిది గృహంలో నిర్వహించిన మీడియా సామావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, అతని కుమారుడు లోకేష్ బాబు ఏ ముఖం పట్టుకొని విశాఖలో అడుగుపెడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖను సుందరమైన నగరంగా పరిపాలనా రాజధానిగా తీర్చి దిద్దుదామనుకుంటే చంద్రబాబు అడుగడుగునా అడ్డుపడుతున్నారని అన్నారు.

ఉత్తరాంధ్ర ద్రోహులకు విశాఖపట్నం ప్రజలు తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇల్లులేని నిరుపేదలకు భూములు కేటాయించాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తుంటే భూకబ్జాలు, భూదందాలు చేసి తనవారికి దోచిపెట్టాలని చంద్రబాబు అతని కుమారుడు ప్రయత్నించారు. భూదందాలు, భూ ఆక్రమణలు లేని విశాఖపట్నం సృష్టించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని విజయసాయి అన్నారు. 13 జిల్లాల నాయకులు, ప్రజలు ఈ మూడు రాజధానులను స్వాగతిస్తున్నారని విశాఖపట్నం పరిపాలనా రాజధాని రావడం తధ్యమని దానిని ఎవ్వరూ ఆపలేదని అన్నారు. టిడిపి దొంగల పార్టీ అని దొంగలను మాత్రమే ఆ పార్టీ ఆదరిస్తుందని అన్నారు. సింహం కడుపున సింహమే పుడుతుందని జగన్మోహన్ రెడ్డి నిరూపించారుని అన్నారు. నక్క కడుపున నక్కే పుడుతుందని లోకేశ్ నిరూపించాడని అతనివి అన్నీ నక్క బుద్దులేనని అన్నారు. ఎప్పుడు ఏవరికి వెన్నోపోటు పొడవాలని, ఎవరిని నష్టపరచాలని ఆలోచిస్తుంటారని అన్నారు.

చంద్రబాబు, లోకేశ్ లు రాబందులని, గతంలో పరిశ్రమలపేరుతో, హౌసింగు పేరుతోనే, వేరే ఇతర కారణాలతో భూములు ఆక్రమించుకొని తమ వారికి కట్టబెట్టారని ఆ రాబందులు ఆక్రమించుకున్న బూములను ప్రబుత్వం తిరిగి స్వాదీనం చేసుకుంటుందని అన్నారు.చంద్రబాబు

తరువాయి 7లో..

## జగన్ అన్న సంక్షేమ పాలన భేష్



- వైకాపాలో చేరిన జనప్రియ వేణుగోపాల్

విశాఖపట్నం : కాంగ్రెస్ మరియు ఇతర పార్టీలకు నుండి విశాఖ దక్షిణ నియోజకవర్గానికి చెందిన కె .వేణుగోపాల్(జనప్రియ గ్రూప్)నేతృత్వంలో 2000 మందితో భారీగా వైఎస్ఆర్ పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపి విజయ సాయిరెడ్డి. మంత్రులు కన్న బాబు, అవంతి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనప్రియ వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ అన్న సంక్షేమ పాలన లో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని. ప్రజలకు ఏ స్థాయి వారికి ఏమి కావాలో తెలుసుకుని ఆయా రంగాలలో ఉపాధి కల్పిస్తున్న జగన్ అన్న పాలన కు ఆకర్షితుడనై పెద్దలు విజయసాయిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరానని జనప్రియ వేణుగోపాల్

తరువాయి 8లో..

### వ్యవస్థలను భ్రష్టుపట్టించే

## హక్కు ఎవ్వరికీ లేదు

### ఏపీ ఫ్యాక్ట్ చెక్ వెబ్‌సైట్, ట్విట్టర్ అకౌంట్‌ను ప్రారంభించిన సీఎం



అమరావతి: ఏపీ ఫ్యాక్ట్ చెక్ వెబ్‌సైట్, ట్విట్టర్ అకౌంట్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీడియాలో, సోషల్ మీడియాలో దురుద్దేశ పూర్వక ప్రచారం చేస్తున్నారని, ఈ తప్పుడు ప్రచా రాన్ని ఆధారాలతో ఏపీ ఫ్యాక్ట్ చెక్ వేదికలుగా ప్రభుత్వం ఖండిస్తుందన్నారు. నడుస్తున్న ప్రచారం ఎలా తప్పో సాక్ష్యాధా రాలతో చూపిస్తారు. నిజమేంటో, అబద్ధం ఏంటో చూపిస్తారు. ఏపీ ఫ్యాక్ట్‌చెక్ ముఖ్య ఉద్దేశం ఇదేనని సీఎం పేర్కొన్నారు.

దురుద్దేశపూర్వక ప్రచారంమీద అధికారులు కూడా చర్యలు

తరువాయి 2లో..

### జివిఎంసి ఓటర్లు అంతర్జాలం ద్వారా పోలింగు స్టేషన్ తెలుసు కోవచ్చు



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు మార్చి 10వ తేదీన ఎన్నికలు జరుగుచున్న విషయం ఓటర్లకు విదితమే. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు గాను పోలింగ్ కేంద్రాల ప్రాంతాలును తెలుసుకునేందుకు గాను జివిఎంసి అంతర్జాలంలో తగు ఏర్పాట్లు చేపట్టింది. ఈ ఏర్పాట్లకు

తరువాయి 2లో..

## 10వ తేదీన మున్సిపాలిటీలలో శెలవు

### జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం : జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్, నర్సీపట్నం ఎలమంచిలి పురపాలక సంఘాల పరిధిలో అన్ని సంస్థల ఉద్యోగస్తులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు జీవో ఆర్టి నెంబర్ 67 ఎం

తరువాయి 2లో..

### నిజాయితీగా పనిచేసే వారికి

## ప్రభుత్వం అండగా ఉంటుంది



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అత్యధికంగా ఉపాధి హామీ పనులు చేశామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

తరువాయి 2లో..




## అందుకే అప్పులు చేశాం

### ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



అమరావతి: బడ్జెట్ అంచనాల కంటే ఎక్కువగా అప్పులు చేసిన మాట వాస్తవమేనని ఏపీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. కొవిడ్ పరిస్థితుల దృష్ట్యా రాబడి విపరీతంగా తగ్గిపోయిందని.. ఖర్చు కూడా విపరీతంగా పెరిగిందన్నారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఈ రకమైన పరిస్థితి నెలకొందని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో బుగ్గన మాట్లాడారు. గతేడాది మార్చి, ఏప్రిల్, మే నెలల్లో దాదాపు ప్రతిరోజూ కరోనా నియంత్రణ చర్యల కోసమే ప్రభుత్వం రూ.వందలకోట్లు వెచ్చించాల్సి వచ్చిందన్నారు.

**మాది సంక్షేమ ప్రభుత్వం..**

తమది సంక్షేమ ప్రభుత్వం కాబట్టే ప్రజలకు పథకాల ద్వారా సహాయం అందజేశామని.. తద్వారా అదే

తరువాయి 2లో..

## విజయవంతంగా 'ఉక్కు' బంద్



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్‌లో 'ఉక్కు' సంకల్పంతో బంద్ నిర్వహిస్తున్నారు. స్టీల్‌ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 'విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి' ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ బంద్ కొనసాగుతోంది. భాజపా మినహా రాష్ట్రంలోని అన్ని పార్టీలు, ప్రజా, కార్మిక సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వం బంద్‌కు సహకరించాయి. 'విశాఖ ఉక్కు..ఆంధ్రుల హక్కు' అని నినదించాయి. విద్యా, వాణిజ్య సంస్థల నిర్వాహకులు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలిపారు. చెదురు మదురు ఘటనలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులన్నీ డిపోలకే

తరువాయి 2లో..

# కౌంటింగ్ పక్కాగా చేయాలి




శ్రీకాకుళం : మునిసిపల్ ఎన్నికల ఓట్ల కౌంటింగ్ పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. ఓటును పక్కాగా పరిశీలించాలని ఆయన స్పష్టం చేసారు. మునిసిపల్ ఎన్నికల అధికారులు, సిబ్బందికి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ నివాస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. చెల్లుబాటు అయ్యే ఓటు, చెల్లు బాటు కానీ ఓట్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ చెప్పారు. స్వస్తిక్ గుర్తు ఉన్నవాటిని మాత్రమే సరైనదిగా గుర్తించాలని, నిశాని ఉంటే చెల్లుబాటు కాదని వివరించారు. స్వస్తిక్ గుర్తు సంబంధిత అభ్యర్థి విభాగంలో పక్కాగా ఉండాలని అన్నారు. కౌంటింగ్ కు ముందు ఓట్లు విభజన చేసేటపుడు ఏజెంట్లకు చూపించాలని సూచించారు. ఒక్క ఓటు తేడా ఉన్నప్పుడు మాత్రమే అవసరమైతే ఓట్లను రీ కౌంటింగ్ మాత్రమే చేయాలని సూచించారు. ఒక్కసారి మాత్రమే రీ కౌంటింగ్ చేయాలని అన్నారు. మొదటి సారి కౌంటింగ్ పక్కాగా జరగాలని సూచించారు. బాలట్ లను భద్రపరచాలని ఆదేశించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా కౌంటింగ్ చేయాలని సూచించారు. ఎన్నికల శిక్షణ అధికారి పి.రజనీకాంత రావు కౌంటింగ్ నిర్వహించు విధానం, పాటించాల్సిన విధి విధానాలు, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో డెప్యూటీ కలెక్టర్ మరియు ఎన్నికల శిక్షణా సమన్వయ అధికారి బి.శాంతి, మెప్మా పిడి ఎం.కిరణ్ కుమార్, కౌంటింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఖాళీల భర్తీ నోటిఫికేషన్ జారీ చేయలేదు

**మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వై.శైలజ**

శ్రీకాకుళం : మహిళా సంక్షేమ శాఖలో ఖాళీల భర్తీ నోటిఫికేషన్ జారీ చేయలేదని మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వై.శైలజ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మహిళా, శిశు సంక్షేమ శాఖలో గ్రేడ్ - 2 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేసినట్లు, విజయనగరం జిల్లా కోమరాడ మండలం పరశురాం పురం గ్రామానికి చెందిన మిరియాల కృష్ణవేణికి పోస్టింగ్ ఆర్డర్ అందినట్లు సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఇది పూర్తిగా అవాస్తవమని, పోస్టుల భర్తీకి ఎటువంటి నోటిఫికేషన్ జారీ చేయలేదని ఆమె స్పష్టం చేసారు. విజయనగరం జిల్లా అంశంపై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇటువంటి అవాస్తవ వార్తల పట్ల ప్రతి ఒక్కరూ ముఖ్యంగా నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలని ఆమె పిలుపు నిచ్చారు. నోటిఫికేషన్ లేకుండా ఎటువంటి పోస్టుల భర్తీ జరగదని, మోసగాళ్ల మాటల్లో పడరాదని ఆమె విజ్ఞప్తి చేశారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటుకరణను వ్యతిరేకిద్దాం

**మాజీ మంత్రి కిడారి పిలుపు**



పాడేరు : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదం తో విశాఖ ఉక్కు ప్రైవే టు కరణ ను వ్యతిరేకిస్తు నేడు జరిగిన బంధు కు సంపూర్ణ మద్దతు తెలిపిన అనంతరం మాజీ మంత్రి వర్యులు కిడారీ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా విశాఖ ఉక్కు ను ప్రైవేటు పరం చేయడానికి పూనుకున్నారని నాడు అటల్ బీహారీ వాజిపెయ్ కుట్రలు పన్ని నప్పుడు నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ ఉక్కు ను ప్రైవేటు పరం చేయ కుండా అపెరని నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తుంటే కానీసం నేటి ముఖ్యమంత్రి జగన్ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ లేపోతునరని కనీసం వైఎస్సార్సీపీ ఎం.పి లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెల్లలేని దుస్తితి లో ఉన్నారని ఇది చాలా దుర్మార్గం అని భవిష్యత్ లో ప్రభుత్వ రంగ సంస్థ అన్ని ప్రైవేటు పరం చేసే అవకాశం ఉందని ప్రభుత్వ విధానాలు మారకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు ప్రజలే బుద్ధి చెబుతారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతరేక విధానాలు అవలంబిస్తున్నారు తప్ప ప్రజా ప్రయోజనలు ఎక్కడ ఏమి లేవని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతరేక విధానాలకు స్వాతంత్ర పోరాట తరహా ఉద్యమానికి సిద్ధం కావాలని ప్రజలకు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి. దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, సర్పంచ్ సత్యనారాయణ,మాజీ జెడ్పీటీసీ ప్రేమకార్, కుమడ మాజీ సర్పంచ్ కూడా వెంకట రావు, టీడీపీ నాయకులు మహేశ్వరి,శశిభుసన్ నాయుడు,శ్యామ్,సాగర్, మురళి, త్రినాద్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



*29 వ వార్డ్ టీడీపీ కార్పొ రెటర్ అభ్యర్థి బొట్ట పరదేశి యాదవ్ ఇంటి..ఇంటికి బొట్టు కార్యక్రమం వార్డ్ అంతట విస్తృతంగా ప్రచారం చేయడం జరిగినది.*

## ఎమ్మెల్యే ధర్మశ్రీ చేతులమీదుగా

# స్వయంభూ గౌరీశ్వర స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



స్వయంభూ గౌరీశ్వర స్వామి వార్షిక కళ్యాణం పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, జయదేవ్ తదితరులు

చోడవరం : పట్టణం లోని పురాతన దేవాలయం స్వయంభూ గౌరీశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం పోస్టర్ను స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే సోదరుడు జయదేవ్ తో పాటు ఆలయ చైర్మన్ గూనురు సత్యనారాయణ (సత్తిబాబు), మండ శ్రీరామ మూర్తి, లకు దాసు సూర్యకుమారి, బంగారు శ్రీను, అత్తిలి జగన్, నరసింహ మూర్తి పంతులు, ఓరుగంటి నెహ్రూ, జ్యోతుల రమేష్, బొడ్డు శ్రీరామ్ మూర్తి, పుప్పి రెడ్డి సూర్యనారాయణ, బొడ్డు ప్రసాదు, చిటికెల నాగేష్, ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతిరావు, సంగీస మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ చేరుకున్న చంద్రబాబు నాయుడు



విశాఖపట్నం : చంద్రబాబు నాయుడు కు ఘనస్వాగతం పలికిన మహిళలు . టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం విశాఖ చేరుకున్నారు. హైదరాబాద్ నుండి (ఇండిగో 6 ఈ - 305) విమానంలో విశాఖ చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు రాష్ట్ర బంద్?కు సంఘీభావం తెలపనున్నారు .రేపు విశాఖలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు .

విశాఖ విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన ఎన్ఏడి కొత్త రోడ్డు ఆర్ అండ్ బి దగ్గర ఉన్న మారియట్ హోటల్ కు బయల్దేరిన చంద్రబాబు నాయుడు. మారియట్ హోటల్ లో కాసేపు విశ్రాంతి తీసుకున్నారు

**చంద్రబాబు నాయుడు కు ఘనస్వాగతం ...**

విశాఖ చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు విశాఖ లో మహిళలు హారతి పడుతూ ఘనస్వాగతం పలికారు .

ఈమేరకు శుక్రవారం విశాఖ చేరుకున్న చంద్రబాబు నాయుడు ఉత్తర నియోజక వర్గం పరిధి ఆర్ .అండ్.బి కూడలి వద్ద నున్న మారియట్ హోటల్ లో కొంత సేపు విశ్రాంతి తీసుకున్న ఆయన వద్దకి పెద్ద సంక్యలో చేరుకున్న స్థానిక మహిళలు చంద్రబాబు కు హారతి పట్టారు . అనంతరం రోడ్డు మార్గాన పెందుర్తి బయలుదేరిన చంద్రబాబు పెందుర్తి నుండి గోపాలపట్నం వరకు నిర్వహించిన రోడ్ షో లో పాల్గున్నారు . ఆయన వెంట టీడీపీ అదికార ప్రతినిథి సనపల పాండురంగారావు తదితరులు ఉన్నారు

# శ్రీ కాళహస్తి బ్రహ్మోత్సవాలకు రండి

**టీటీడీ చైర్మన్ కు ఎమ్మెల్యే, ఈవో ఆహ్వానం**



విశాఖసిటీ : శ్రీ కాళహస్తీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి, ఆలయ ఈవో పెద్దిరాజు శుక్రవారం ఆహ్వానించారు. తాడేపల్లి లోని చైర్మన్ నివాసంలో వారు సుబ్బారెడ్డి ని కలిసి శ్రీకాళ హస్తీశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు.

మొదటి పేజీ తరువాయి

# అందుకే అప్పులు చేశాం

డబ్బును మళ్లీ ఎకానమీలోకి పంపించామని బుగ్గన చెప్పారు. డబ్బు అవసరం ఉన్నందునే అప్పు చేశామనే విషయాన్ని గర్వంగా చెబుతున్నామని, దీనిలో దాపరికమేమీ లేదన్నారు. విపక్షాలు మాట్లాడేందుకు ఏమీ లేకపోవడంతో అప్పు లంటూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నార న్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్ర ఆర్థిక రంగం క్రమంగా

పుంజుకుంటోందని బుగ్గన తెలిపారు. గతం కంటే కేంద్రం నుంచి ఎక్కువగానే నిధులు తెచ్చుకున్నామన్నారు.

**ఇప్పటికీ పాత కారే వాడుతున్నా..**

కర్నూలు ఎన్నికల ప్రచారంలో తెదేపా అధినేత చంద్రబాబు తనపై తప్పుడు ఆరోపణలను చేశారని బుగ్గన అన్నారు. వందేళ్లుగా తమ కుటుంబం మైనింగ్ రంగంలో ఉందన్నారు. అవినీతిపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. తానిప్పటికీ పాత కారే వాడుతున్నానని.. అపార్టుమెంట్‌లోనే ఉంటున్నట్లు స్పష్టం చేశారు.

## 10వ తేదీన మున్సిపాలిటీలలో శెలవు

ఏ అండ్ యు డి(జి2) తేదీ 22-2-2021 ప్రకారం అన్ని పబ్లిక్ అండర్ టేకింగ్ వ్యాపార వాణిజ్య పారిశ్రామిక రంగ సంస్థల అన్నింటికీ ఈ నెల 10వతేదీ పోలింగ్ రోజున జీతంతో కూడిన సెలవు ప్రకటించడమైనదని జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ తెలియజేశారు. దీనికి బదులుగా ఏదైనా ఇతర సెలవు దినాన్ని పని దినంగా చేసుకోవచ్చునని, సాధ్యం కాకపోతే తమ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించు కునేందుకు పోలింగ్ రోజున మూడు గంటల సమయాన్ని అనుమతించ వలసి ఉంటుందన్నారు.

**జివిఎంసి ఓటర్లు అంతర్జాలం ద్వారా పోలింగు స్టేషన్ తెలుసు కోవచ్చు**

సంబంధించి www.gvmc.gov.in/wss/ వెబ్సైటు ద్వారా Voter Search ను క్లిక్ చేసి, Voter Epic నెంబర్ ను ఎంటర్ చేసిన తర్వాత, ఓటర్ పేరు, వార్డ్ నెంబర్ క్లిక్ చేసిన పిదప, ఓటర్ కు కావలసిన పోలింగ్ స్టేషన్ పేరు మరియు సూచిస్తున్న మ్యాప్ వివరాలు గూగుల్ ద్వారా అందుబాటులో ఉంటాయి. కావున, ఓటు హక్కు దారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, జివిఎంసికి జరుగబోయే ఎన్నికలలో వారి పోలింగు స్టేషన్ ను తెలుసుకొని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కొనవలసినదిగా జివిఎంసి కమిషనర్మరియు అదనపు ఎన్నికల అథారిటీ నాగలక్ష్మి.ఎస్ పత్రికా ప్రకటన ద్వారా ఓటర్లను అభ్యర్థించారు.

## నిజాయితీగా పనిచేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది

అన్నారు. ఈ ఏడాది రాష్ట్రానికి ఇప్పటి వరకు 23,67 కోట్ల పనిదినాలు కల్పించామని తెలిపారు. మార్చి నెలాఖరు నాటికి ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమిం చాలని అదికారులకు సూచించారు. అసం పూర్తిగా ఉన్న సచివాలయాలు, ఆర్బీకె, అంగన్ వాడీలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జల్‌జీవన్ మిషన్ కింద రాష్ట్రానికి రూ.4వేల కోట్లు కేటాయించారని, ఈ నిధులతో రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి అందించాలని పేర్కొన్నారు. వాటర్ గ్రిడ్ పనులను వేగవంతం చేసి మంచినీటి సమస్య ౦౦ లేకుండా చూడాలని చెప్పారు. గతంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో అక్రమాలపై ప్రస్తుతం విచారణ జరుగుతుందని, రూ.5 లక్షల లోపు పనులకు ఇప్పటికే బిల్లులు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ అధికారులపై ప్రభుత్వం ఎటువంటి కక్ష సాధింపు ఉండదని, కేసులు నమోదు చేస్తారంటూ కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారం నమ్మవద్దన్నారు. నిజాయితీగా పనిచేసే అధికారులకు ఈ ప్రభుత్వం అండగా వుంటుందని తెలిపారు.

## వ్యవస్థలను భ్రష్టుపట్టించే హక్కు ఎవ్వరికీ లేదు

తీసుకోవాలి. దురుద్దేశ పూర్వకంగా ఈ ప్రచారం మొదట ఎక్కడనుంచి మొదలయ్యిందో దాన్ని గుర్తించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఒక వ్యక్తి ప్రతిష్టను, ఒక వ్యవస్థ ప్రతిష్టను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసే హక్కు ఏ ఒక్కరికీ లేదు. వ్యక్తిగత ఉద్దేశాలతో వ్యవస్థలను భ్రష్టుపట్టించే హక్కు ఎవ్వరికీ లేదు. వ్యవస్థలను తప్పుదోవపట్టించే పనులు ఎవరూ చేయకూడదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలపైన వ్యవస్థలను, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారాలు చేస్తున్నారు. వేరే కారణాలతో ఇలాంటి దురుద్దేశపూర్వక ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి వాటికి ఎక్కడోచోట ముగింపు పలకాలని'' సీఎం వైఎస్ జగన్ అన్నారు.

# విజయవంతంగా 'ఉక్కు' బంద్

పరిమితమయ్యాయి. ప్రైవేటు వాహనాలను ఆందోళనకారులు అడ్డు కోవడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది.

**అమరావతి రైతుల మద్దతు**

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను నిరసిస్తూ జరుగుతున్న బంద్ కు అమరావతి రైతులు మద్దతు తెలిపారు. రాజధాని గ్రామాల్లో రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేపట్టారు. ఆంధ్రులు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కుని ప్రైవేటీకరిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. బంద్ లో భాగంగా రాజకీయ పక్షాలు, రైతులు మందడంలో రోడ్డుపై బైఠాయించారు. సచివాలయానికి వెళ్లే మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు.. పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసుల తీరుని నిరసిస్తూ ఓ రైతు రోడ్డుపై వాహనాలకు అడ్డంగా పడుకున్నాడు. దీంతో కాసేపు అక్కడ ఉద్రిక్తత నెలకొంది.

**గుంటూరులో స్వల్ప ఉద్రిక్తత**

బంద్ సందర్భంగా గుంటూరులో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. అఖిలపక్ష నేతలు, కార్యకర్తలు నగరంలో ర్యాలీ నిర్వహించి వ్యాపార, వాణిజ్య సముదాయాలు మూసివేయించారు. శంకర్ విలాస్ కూడలిలో బైఠాయించి ఆందోళన నిర్వహించారు. అక్కడ ఆటోలు, బస్సులను అడ్డుకున్నారు. వాహనాల టైర్లలో గాలి తీసేందుకు యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం రహదారిపై ఆందోళన చేయటంతో శంకర్ విలాస్ పై వంతెన మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పోలీసులు వాహనాలను దారి మళ్లించారు. ఆందోళనకారులను పోలీసులు బలవంతంగా స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కాసేపు ఉద్రిక్తత నెలకొంది.

# ఉవ్వెత్తున... ఉక్కు ఉద్యమం ...

గాజువాక: విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అంటూ ఎన్నో ఏళ్ల పోరాటం చేసి దక్కించుకున్న ఉక్కు పరిశ్రమను కేంద్రం ప్రైవేట్ పరం చేయాలనీ చుస్తూండటం తో మరోసారి ఉక్కు ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతుంది. ఉక్కు పరిరక్షణ పోరాట సమితి పిలుపు మేరకు ఉక్కు కోసం అన్ని పార్టీలు ఏకమై రోడ్డు మీదకు వచ్చి బంద్ చేసాయి. బీజేపీ మినహా రాష్ట్రంలోని అన్ని పార్టీలు ప్రజా కార్మిక సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. శుక్రవారం కూర్మన్నపాలెం వద్ద నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి ఆర్టీసీ బస్సులన్నీ డీపోలకే పరిమితమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన నిరసనల్లో వైఎస్సార్సీపీ టీడీపీ సీపీఐ సీపీఎం ఆప్ టీఎన్ టీయూసీ వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఎస్ ఎఫ్ ఐ సంఘాలు పాల్గొన్నాయి. గాజువాక లోని అన్ని విద్యాసంస్థలు విశ్వవిద్యాలయాలు మూతపడ్డాయి. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు బంద్ కొనసాగింది. బంద్ సందర్భంగా వామపక్షాలు రోడ్డెక్కి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. బంద్ నేపథ్యంలో పోలీసులు ఎక్కడికక్కడ మోహరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వెనక్కి తీసుకునేలా కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకోవాలని కార్మిక సంఘ నాయకులు,ఉక్కు నిర్వాసితు కోరారు. బంద్ కు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు పలకడం సంతోషమని తెలిపారు. సీఎం అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించాలని రాష్ట్రంలో ఒక మాట ఢిల్లీలో మరో మాట మాట్లాడకుండా స్టీల్ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని కోరారు. ఐక్య ఉద్యమాల ద్వారానే విశాఖ స్టీల్ను రక్షించుకోగలమని అభిప్రాయపడ్డారు. 2020లో విశాఖ పరిశ్రమలో పేరుకుపోయిన లక్ష టన్నుల ఐరన్ నిల్వల విలువే 7వేల కోట్లు ఉంటుంది. అలాంటిది 1 లక్ష 50వేల కోట్లు విలువచేసే 30వేల ఎకరాలు భూములు లక్ష టన్నుల నిల్వలు లక్ష కోట్ల విలువచేసే యంత్ర పరికరాలు ఐరన్ వోర్ నిల్వలు.. మొత్తం కలిపి 6వేల కోట్లకు అమ్మాలని నిర్ణయించడం దారుణమైందని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. బంద్ సక్సెస్ తో కేంద్రానికి బుద్ధి చెప్పాలని భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ పోరాట సమితి ప్రతినిధులు, కార్మిక సంఘ నాయకులు, నిర్వాసితులు,తెదేపా,వైకాపా,వామపక్షాలు నేతలు,కార్మికులు, తదితరులు బంద్ లో పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ కు క్యాపిటల్ మైన్స్ కేటాయించాలి

## - రాష్ట్ర బంద్ కు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ విశాఖ యూనిట్ మద్దతు



విశాఖపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించాలని కోరుతూ విశాఖలో న్యాయవాదులు ఆందోళన నిర్వహించారు. విశాఖ ఉక్కు ఐక్య పోరాట సమితి పిలుపుమేరకు చేపట్టిన రాష్ట్ర బంద్ కు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ విశాఖ యూనిట్ మద్దతు ప్రకటించింది. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు మెయిన్ గేటు ఎదుట ధర్నా చేపట్టిన న్యాయవాదులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నగర ప్రధాన కార్యదర్శి జహారా మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ కు క్యాపిటల్ మైన్స్ కేటాయించాలని, స్టీల్ ప్లాంట్ అప్పులను పూర్తిగా రద్దు చేయాలని, స్టీల్ ప్లాంట్ కి చెందిన 32 వేల ఎకరాల భూములను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ప్లాంట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు, ఆర్ కార్డు హోల్డర్లకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ 32 మంది ప్రాణ త్యాగాల తో నిర్మితమైన స్టీల్ ప్లాంట్ ను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరించలనుకోవడం దుర్మార్గమని విమర్శిం చారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకోవడానికి ప్రాణ త్యాగాలకు కూడా వెనుకాడేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎన్ని త్యాగాలు అయినా చేసి స్టీల్ ప్లాంట్ ను కాపాడుకుంటామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.జె.ఆర్ అజయ్‌కుమార్, ట్రెజరర్ హేమమాలిని, న్యాయవాదులు జి.సుబ్బారావు, జి.సుశీల, పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 20/29వ వార్డులో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఉరికిటి



విశాఖపట్నం : 20/29వ వార్డులో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఉరికిటి. గడప గడపకు మీ ఉరికిటి నారాయణ రావు అనే కార్య క్రమం గౌరవ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలు తెలుసు కోవడానికి రామ జోగిపేట అంగటిదిబ్బ ఎంవిడి హైస్కూల్ ఏరియాలో పర్యటించడం జరిగింది. వార్డ్ ప్రజలు అందరు కూడా హారతులు తో స్వాగతం పలికి బ్రహ్మరధం పట్టారు ఎన్నికలు ఏ క్షణం లో వచ్చిన ఫ్యాన్ గుర్తు కె ఓటు వేసి గెలివి స్తాం అని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డులో వున్నముఖ్య నాయకులు కండిపల్లి సతీష్ కుమార్, చోల్లంగి శేఖర్, పల్లా రాదలక్ష్మి, రెహనా, సారిపల్లి వెంకట రమణ, బుల్లెట్ రవి, కిలాని వెంకటేష్, గౌతమ్, ఉమా మహేష్, ఒమ్మి కిషోర్, కార్య కర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు ఆత్మీయ సమ్మేళనం

## నేచర్ క్రియాశీల స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వికాస్ బాలరాజు



అరకులోయ : అరకులోయ మండలంలో గన్నెల, లోతేరు. ఇరగయ్, మాదల, పెద్దల బుడు, పద్మాపురం, నూతనముగా ఎన్నుకోబడిన సర్పంచులకు నేచర్ క్రియాశీల స్వచ్ఛంద డైరెక్టర్ వికాస్ బాలరాజు, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూనేచర్ స్వచ్ఛంద సంస్థ సచివాలయం సర్పంచులు కలిసి పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్దిదారులకు అందేలా మనమంతా గ్రామాభి వృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని వికాస్ బాలరాజు తెలిపారు. అలాగేనేచర్ కళాజాత బృందం ద్వారా ప్రభుత్వ పథకాలపై.మనకున్న హక్కులు చట్టాలపై పూర్తిగా అవగాహన కల్పిస్తూ ప్రతిమారుమూల పంచాయితీ గ్రామలలో వివిధ సంఘాలతో కలిసి పని చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో నేచర్ కుటుంబ సభ్యులు.పంచాయితీ సర్పంచులు సచివాలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# అన్ని విధాలుగా అండగా వుంటా...



కంచరపాలెం : తనకు అవకాశమిచ్చి ఎన్నికల్లో గెలిపిస్తే అన్ని విధాలుగా అండగా ఉంటానని 54వ వార్డు బీజేపీ, జనసేన ఉమ్మడి కార్పోరేటర్ అభ్యర్థిని కాళ్ళ సత్యవతి అన్నారు. ఈ మేరకు ఉత్తర నియోజక వర్గం పరిధి మర్రిపాలెం, జ్యోతి నగర్ తదితర ప్రాంతల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో బీజేపీ ఉత్తర నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా విష్ణు కుమార్ రాజు ఉన్న సమయంలో వార్డు అబివృద్దికి ఎంతగానో కృషి చేశామన్నారు. ప్రతి ఒక్కరు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్దించారు. కార్యక్రమంలో వార్డు అద్యక్షుడు ఆదిబాబు, పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# చోడవరంలో ప్రభుత్వ పాఠశాలల ను ఆకస్మికంగా సందర్శించిన విద్యాశాఖ ఆర్జేడీ



అంకుపాలెం పాఠశాలలో విద్యార్థుల తో విద్యాశాఖ ఆర్జేడీ నాగేశ్వరరావు

చోడవరం : మండలంలోని అంకుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) నాగేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో చేపడుతున్న మనబడి, నాడు - నేడు పనులను, విద్యార్థుల ప్రతిభా పాటవాలను పరిశీలించారు. పాఠశాలలో చేపడుతున్న పనులపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం కొత్తూరు జంక్షన్ లో గల బాలికోన్నత పాఠశాల సందర్శించి విద్యార్థినిలకు అందుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని, తాగునీటి పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అచ్యుతరావు, అసిస్టెంట్ ఇంజినీర్ రామావతారం, సిఆర్‌పి కెవిఎం నాయుడు, భూలక్ష్మి, అకౌంటెంట్ రవిశంకర్, పాఠశాల ఉపాధ్యాయులు తమ్ము నాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్ విజయవంతం




సబ్బవరం : సబ్బవరంలో రాష్ట బంద్ విజయవంతం అయ్యింది. సిఐటీయు నాయకురాలు ఉప్పడ సత్యవతి ఆధ్వర్యంలో రాష్ట బంద్ శుక్రవారం జరిగింది ఈ బంద్ కు మద్దతుగా గవర్నమెంట్ స్కూల్,ప్రైవేటు స్కూల్లు మద్దతు పలికాయి మండల కేంద్రంలో సిఐ టియూ నాయకురాలు విలేకర్లతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని అన్నారు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయడం వలన అనేక నష్టాలు జరుగుతాయని .కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా ధరలు పెంచి ప్రజల నడ్డివిరిచిందన్నారు అంతేకాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధర లు పెంచడం వలన సామాన్య ప్రజలు బతుకు బారమవుతుందని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో గండి నాయుని బాబు, గౌరీసు, కోటి సిబ్బంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా న్యూప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లాలం జన్మదిన వేడుకలు



పరవాడ : పరవాడ న్యూ ప్రెస్ క్లబ్ అద్యక్షుడు లాలం కృష్ణారావు 57వజన్మదిన వేడుకులు శుక్రవారము పరవాడలో హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో గల ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షుడు రెడ్డీ గోపికి ఉన్న కోకిల డిజిటల్ ఇమేజిష్ ప్రాంగణములో అంగరంఘ వైభవంగా జరిగాయి. ముందుగా ప్రెస్ క్లబ్ సోదరలు మద్య అయన కేక్ కట్ చేసి పంచిపట్టారు. అనంతరము లాలంకృష్ణారావు కు న్యూ ప్రెస్ క్లబ్ మిత్రులు అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఇటువంటి జన్మదిన వేడుకులు మరిన్నీ జరిపికోవాలనీ అకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ (అంధ్రప్రభ),నాయుడు(విజయభాను),సత్య నారాయణ(లీడర్), శ్రీను (పీచర్స్ ఇండియా), సత్యనారాయణ (విశాఖసమాచారమ్ ), జగదీష్ (అంధ్రపథం),రాజు(దళితవాయిస్ ) సత్యారావు (ఉదయం), అప్పారావు(ప్రజా జ్వాలా), రాజు(సాత్వి) తదితరులు పాల్గొన్నారు.

# బాకూరు గ్రామ సర్పంచ్ బాకూరు వెంకటరమణను ఘనంగా సత్కరించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు : బాకూరు పంచాయితీ లో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో నన్ను అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు గ్రామ పంచాయతీలలో కులమత బేధాలు లేకుండా పరిపాలన చెయ్యాలన్నదే నా లక్ష్యం అని అన్నారు అందరూ కలిసికట్టుగా ఉంటేనే పంచాయితీ అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు రాబోయే (ఎంపిటిసి) (జెడ్‌పిటిసి) ఎన్నికలు వస్తుంది కావున తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ అన్ని స్థానాలు గెలిపించు కొనుటకు సాయ శక్తులా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో దారెల సర్పంచ్ పాండు రంగ స్వామి. అండిబా సర్పంచ్ సత్య నారాయణ. గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్. టిడిపి కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ తగరపువలస, భీమునిపట్నం లో బంద్ విజయవంతం




భీమునిపట్నం : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ వామ పక్షపార్టీలు నిర్వహించిన బంద్ విజయవంతము అయింది. ఉదయం నుండి వామపక్ష పార్టీ నాయకులు స్థానిక జంక్షన్ లో రాస్తారోకో నిర్వహించారు. దుకాణాలు, ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ ప్రైవేట్ వాహనాలు, బ్యాంకు లు, సినిమా థియేటర్లు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నాయి.ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కుఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తానని అనడం బాధాకరమని చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని తెలిపారు. నరేంద్రమోడి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటీయూసీ నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి , వీ నాగరాజు, శ్రీనివాస్ వర్మ , దుంప శ్రీను, కొండపు ఈశ్వరరావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

## ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో గజపతినగరం సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు



వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలతో సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు

చోడవరం : రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలు తోపాటు, గ్రామాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని గజపతినగరం గ్రామ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం వార్డ్ మెంబర్ ల తో కలిసి గ్రామ పెద్దలు, ప్రజల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.

ఈ సంద ర్భంగా సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మ కంతో సర్పంచ్ గా, తనకు మద్దతుగా నిలచిన వార్డు మెంబర్ లను గెలిపించిన ప్రజలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కర్రి జగ్గారావు, బిశెట్టి భూలోకమ్మ, బుద్ధ నూకాలమ్మ, బుద్ధ అప్పారావు, మల్ల ముత్యం, పోలమర శెట్టి నాగమణి, ఆడారి సోమేశ్వర రావు, ఆడారి ధనలక్ష్మి, తంగుడు బిల్లీ అప్పల నరసమ్మ, కాళ్ల వెంకటలక్ష్మి పాల్గొని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కనీ శెట్టి దుర్గ నాయుడు, జుత్తాడ సోమేశ్వరరావు, శరగడం జగ్గారావు, వేగి మురళీకృష్ణ, ఎంపీటీసీ అభ్యర్థి బుద్ధ గంగరాజు, కనీ శెట్టి నాగ అప్పారావు, ఆడారి జగ్గారావు, పెంటకోట చిన్న నాయుడు, బుద్ధరాజు, మల్ల శ్రీను, పొలమరశెట్టి సురేష్, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### రైతు ఆదాయం రెట్టింపు ఎలా?

వ్యవసాయ రంగానికి 2021- 22 కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించిన తీరుకు- రైతుల ఆదాయం పెరుగుదలకు ఏమాత్రం పొంతన కనబడటంలేదు. వ్యవసాయరంగానికి కేటాయించిన బడ్జెట్ గత సంవత్సరంతో పోలిస్తే 8శాతం తగ్గింది. వ్యవసాయరంగ అభివృద్ధికి ఏ ప్రత్యేక పథకాలను ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో ఈ బడ్జెట్ రైతుల ఆదాయాలను రెట్టింపు చేయడంలో సహాయపడగలదా?

దేశంలోని మొత్తం శ్రామికుల్లో దాదాపు 45 శాతం మంది వ్యవసాయరంగంలో పనిచేస్తున్నప్పటికీ ఇది ఉత్పాదకత అతి తక్కువగా ఉన్న రంగాలలో ఒకటి. మన దేశపు రైతులు ప్రధానంగా నైరుతి రుతుపవనాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. దేశంలో వ్యవసాయయోగ్యమైన భూమిలో 49 శాతానికే నీటి వసతి ఉంది. ఇలాంటి స్థితిలోనూ దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో వ్యవసాయానిదే కీలకపాత్ర. భారీ అనిశ్చితులు, నష్టాలతో వ్యవసాయం, అనుబంధ రంగాల జి.వి.ఎ. (గ్రాస్ వ్యాల్యూ యాడెడ్- స్థూలవిలువ) వృద్ధి అస్థిరంగా మారింది. అయినప్పటికీ 2020-21 ఆర్థిక సర్వే ప్రకారం.. దేశ ఆర్థికరంగం మొత్తం జి.వి.ఎ. 7.2 శాతం తగ్గగా వ్యవసాయరంగం జి.వి.ఎ. స్వల్ప పురోగతిని సాధించింది. అయితే ఈ వృద్ధి రైతుల ఆదాయాలు పెంచేందుకు దోహదపడే అవకాశం ఏమాత్రంలేదు.

స్థూల జాతీయోత్పత్తి (జి.డి.పి.)లో వ్యవసాయం వాటా 20 శాతం దాటడం గత పదిహేడేండ్లలో ఇదే మొదటిసారి. 2020-21 ఆర్థిక సర్వే ప్రకారం ఈ ఏడాది జి.డి.పి. పనితీరులో వ్యవసాయ రంగం ఒక్కటే ఆశావహమైన రంగంగా నిలిచింది. 2020-21లో ఇతర అన్ని రంగాలూ దారుణమైన నష్టాలను చవిచూసినప్పటికీ ఎటువంటి కష్టనష్టాలకైనా ఎదురొడ్డి నిలిచే రైతుసోదరుల నిబ్బరమే వ్యవసాయరంగం 3.4 శాతం పురోగతి సాధించేలా చేసింది. 2021-22 బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయింపుల అంచనా రూ.1.23 లక్షల కోట్లు. 2020-21లో ప్రాథమిక బడ్జెట్ అంచనా రూ.1.34 లక్షల కోట్లు కాగా సవరణ అనంతరం అంచనా రూ.1.16 లక్షల కోట్లు. అంటే గత సంవత్సరం సవరించిన బడ్జెట్‌తో పోలిస్తే కేవలం ఒక ఐదు శాతం బడ్జెట్ అంచనా పెరుగగా.. ఫిబ్రవరి 2020లో ప్రకటించిన ప్రాథమిక బడ్జెట్ అంచనా కంటే ఎనిమిది శాతం తక్కువగా ఉంది.

అసలే కరోనాతో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థకు ఈ బడ్జెట్ ఊతమివ్వకపోగా మరింత కుంటుపరుస్తుంది. స్థూలంగా చూస్తే ఈ బడ్జెట్ రైతుల ఆదాయాలను రెట్టింపు చేయగలదనే హామీ ఇవ్వడంలో, భరోసా కలిగించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యింది. నినాదాలు ఇవ్వడమే తప్ప ఈ లక్ష్యం సాధ్యపడేది కాదని ప్రభుత్వం సూచిస్తున్నదా?

2022లో దేశం 75వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకొనే నాటికి రైతుల వార్షిక ఆదాయాలు రెట్టింపుచేయాలని ప్రధాని నరేంద్రమోదీ 2016 ఫిబ్రవరి 28న పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఇంకా ఒక్క సంవత్సరం మాత్రమే ఉన్నా రైతుల ఆదాయం పెరిగిన దాఖలాలు కనిపించడంలేదు. తాజా కేంద్ర బడ్జెట్‌లో ఈ అత్యున్నత లక్ష్యాన్ని సాధించడానికి మార్గదర్శకాలు, ప్రణాళికలను సూచించలేదు. వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ, మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమల మంత్రిత్వశాఖల ఉమ్మడి వ్యయం మొత్తం మూలవ్యయంలో కేవలం ఐదు శాతమే. ఈ కేటాయింపుల శాతాన్ని కొంచెం లోతుగా గమనిస్తే రైతుల ఆదాయాల రెట్టింపు లక్ష్యం ప ట్ల చిత్తశుద్ధిలేమి స్పష్టంగా కనపడుతుంది.

పంటల, పాడిపరిశ్రమ ఉత్పాదకతను మెరుగుపరచేందుకు తీసుకున్న చర్యలను గమనిస్తే.. హరితవిప్లవం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించడానికి నిరుడు కేటాయించింది రూ.13,320 కోట్లు కాగా ఈసారి అది రూ.13,408 కోట్లు. గత సంవత్సరం కేటాయింపులో దాదాపు 25 శాతాన్ని వినియోగించలేదు. ప్రధానమంత్రి కిసాన్ సించాయి యోజనకు నిరుడు రూ.11,378 కోట్లు కేటాయించగా ఈసారి రూ.11,759 కోట్లు ఇచ్చారు. నిరుటి మొత్తాన్ని ఖర్చు చేయకపోవడంతో నీటిపారుదల విస్తీర్ణాన్ని పెంచడంలో, ఇతర లక్ష్యాల సాధనలో ఈ పథకం ఏ మేరకు విజయం సాధించిందనేది సందేహాస్పదంగా మారింది. స్వల్పకాలిక వ్యవసాయ రుణాలపై వడ్డీ రాయితీకి రూ.19,468 కోట్లను కేటాయించారు. ఇది నిరుటికన్నా రూ.1,707కోట్లు తక్కువ.

## ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా బీజేపీ కుట్రలు చేస్తోంది

- ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం దుర్మార్గం

- పీసీసీ అధ్యక్షుడు సాకే శైలజనాథ్



విశాఖపట్నం : ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు అని ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేవిధంగా ప్రవేటీకరణ చెయ్యడం దుర్మార్గమని పీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సాకే శైలజానాథ్ విమర్శించారు.శుక్రవారం విశాఖ నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగర బందు కు పిలుపునిచ్చిన నేపథ్యంలో నగర కాంగ్రెస్ కార్యాలయంనుంచి భారీ ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ నిర్వహించిన ర్యాలీకి ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన లభించింది.కాంగ్రెస్ శ్రేణుల పిలుపు మేరకు ర్యాలీ పొడవునా దుకాణదారులు స్వచ్చందంగా షాపులు మూసివేసి తమ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా శైలజానాథ్ మీడియా తో మాట్లాడుతూ ప్రభుత్వ పరిశ్రమలు నష్టాల్లో ఉంటే ఆదుకోవాల్సింది పోయి ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చెయ్యడం సరికాదన్నారు. ఆంధ్ర రాష్టానికి ఇచ్చిన విభజన చట్టం హామీలను తుంగలోకి తొక్కడమే కాకుండా రాష్టంలో ఉన్న ప్రభుత్వ సంస్థ లన్నింటినీ ప్రైవేటీకరణ చేయడానికి బీజేపీ,వైసీపీ లు కలిసి కుట్ర చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రైవేటీకరణ ఉపసంహరించుకునే వరకు ఏం చేయడానికైనా సిద్ధమని శైలజానాథ్ హెచ్చరించారు.విశాఖ ఉక్కు ప్రవేటీకరణ కు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్చందంగా బంద్‌లో పాల్గొన్నారని ప్రజల స్పందన చూసిన తర్వాతైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ మొండి పట్టును వీడాలన్నారు. విశాఖ ఉక్కుకు గనులు కేటాయిం చాలని, జీఎస్టీ నుంచి మినహాయింపునివ్వాలని శైలజానాథ్ డిమాండ్ చేసారు.శైలజానాథ్ సారథ్యంలో సంకు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి,రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి ఏ నారాయణరావు,ఉక్కు పరిరక్షణ కమిటీ కన్వీనర్ గొంప గోవింద్,మూల వెంకటరావు, సోదదాసు సుధాకర్,వజ్జిపర్తి శ్రీనివాసరావు.తోట వాసుదేవరావు,భోగి రమణ,శ్రీరామ మూర్తి,పరదేశి కార్పొరేటర్ అభ్యర్థులు,కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఇసుకపట్నం విశాఖపట్నం గా రూపాంతరం చెందడానికి

# కాంగ్రెస్ పార్టీ కారణం



విశాఖపట్నం : ఇసుకపట్నం విశాఖపట్నం గా రూపాంతరం చెందడానికి కాంగ్రెస్ పార్టీ మాత్రమే కారణమని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, స్టార్ కంపైనేర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. గురువారం విశాఖలో కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్ధులకు మద్దుతుగా వివిధ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు.17 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని వనం హేమకు మద్దతుగా వార్డులో చేపట్టిన పాదయాత్ర లో తులసిరెడ్డి పాల్గొని శ్రేణులను ఉత్సాహపరిచారు.ఈ ప్రచారంలో వార్డు ప్రజల నుంచి అభ్యర్థిని వనం హేమకు విశేషమైన మద్దతు లభించింది.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ జీవీఎంసీ ని గత రెండు ధపాలుగా కాంగ్రెస్ పాలించిందన్నారు.ప్రస్తుతం విశాఖ ప్రజలు కాంగ్రెస్ ను విశేషంగా ఆదరిస్తున్నారన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో ప్రజలు విసిగిపోయారని,సామాన్యుడు బతకలేని స్థితికి తీసుకువచ్చారని తులసిరెడ్డి దుయ్యబట్టారు. నిత్యావసర ధరలు ఆకాశాన్నంటు తున్నాయని, పెట్రోల్,డీజిల్ ధరలు వందకు చేరువలో ఉన్నాయని, వంట గ్యాస్ ధరను నాలుగు వందలనుంచి ఎనిమిది వందలకు పెంచి సామాన్యుడి నడ్డి విరగ్గొడుతున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ నగరాధ్యక్షుడు సంకు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ జీవీఎంసీ లో 67 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేనస్తున్నారని,ఎనిమిది మందికి కాంగ్రెస్ మద్దతుఇస్తోందని ప్రకటించారు.

హస్తం గుర్తుపై ఓటువేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.అభ్యర్థిని వనం హేమ మాట్లాడుతూ స్థానికురాలినైన తనకు వార్డ్ సమస్యలపై పూర్తీ అవగాహన ఉందని,తాను గెలిచినా వెంటనే వార్డు రూపు రేఖలు మార్చివేస్తానని హామీ ఇచ్చారు.మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని,కాంగ్రెస్ పాలనలో మాత్రమే అన్నివర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో బతుకుతారన్నారు.స్థానికురాలు,సమస్యలపై పూర్తి అవగాహనా ఉన్న హేమను హస్తం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ కార్యాలయ ఇంచార్జి తాతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార యాత్రలో మూలా వెంకట రావు,సోదాదాసు సుధాకర్,వజ్జిపర్తి శ్రీనివాసరావు,తోట వాసుదేవరావు,పరదేశి స్థానిక నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని హేమ ను గెలిపించాలని నినాదాలు చేస్తూ వార్డు మొత్తం పాదయాత్ర చేసారు.

## సమయం (కవి)

### పరిశుభ్ర ధరిత్రి

ఆరోగ్యమే మహా భాగ్యం అన్నది ఆర్యోక్తి
బలవర్ధక ఆహారం చక్కని పరిసరాలు చల్లని గాలి ,
కల్మాష రహిత మనస్సు ఆరోగ్య హేతువు
శుచి శుభ్రత దైనందిన జీవితం లో అవసరాలు
పరిశుభ్రత నెలకొన్న చోత దైవత్వం వెల్లివిరుస్తుంది
మనసుకు పట్టిన మకిలి ,సంకుచితత్వం ప్రక్షళనతో
కాలుష్య రహిత సమాజం సాధ్యం
పరిశుభ్రమైన ఈల్లు లక్ష్మీదేవికి ఆవాసం
స్వచ్ఛత సాధనయే మన లక్ష్యం కావాలి
పంచ భూతాల్లో ఒకతైన ధరిత్రి
మన ఉనికికి ఆధారం
పవిత్ర భూమిని పరిషుద్ధం గా
తీర్చిదిద్దదమే మనందరి నైతిక బాధ్యత, కర్తవ్యం

కవిత రచన :
సి . ప్రతాప్
సెల్ నెం : 90636 22665

## పంచాంగం

మాసం : మాఘ; తిథి : అష్టమి రా.9.33; జ్యేష్ఠ రా.12.49; వ.ఉ.7.35ల 9.04 | శనివారం 06-03-2021

a **మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. C **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. i **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. j **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. k **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. L **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో లౌక్యం అవసరం. నూతన పెట్టుబడులు, లీజు, ఏజెన్సీలు లాభిస్తాయి.



## సువర్ణముఖి నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు

సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతుర్రసముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మం (వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకములయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపొయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతము లోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులె% వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకె%లాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.నాలుగు దిక్కుల దేవుళ్ళు: గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ

### సంకీర్తన

గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృఎథ్వీలిం గము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలిం గము, అరుణాచలంలో తేజోలింగము, చిదం బరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వ రూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటా యని చెబుతారు. రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచ ముఖ నాగలింగేశ్వరునిగా దర్శన మిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మ దేవుడు కూడా అర్చించాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రము అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణకు వ్యతిరేకంగా బంద్ విజయవంతం

*- ఆంధ్ర రాష్టానికి బిజెపి తీరని ద్రోహం*
*- స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణను కేంద్రం వెంటనే ఉపసంహరణ చేసుకోవాలి*
*- బీజేపీ కి వైసిపి పార్లమెంట్ లో ఇచ్చే నైతిక మద్ధతు ఉపసంహరణ చేసుకోవాలి*
*- బంద్ లో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స*




*- కేంద్ర ప్రభుత్వం పోస్కో తో చేసుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటికరణ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.*

పాడేరు : పాడేరు లో బంద్ ను ఉదయం నుంచి సాయంత్రం వరకు విజయవంతం చేయడం జరిగింది. ఆర్.టి.సి కాంప్లెక్స్ నుంచి డిగ్రీ కాలేజి మీదగా పాత బస్ స్టాప్ వరకు ర్యాలీ అనంతరం అంబెడ్కర్ సెంటర్ లో మనోహరం నిర్వహించడంతో పాటు జరిగిన సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణపై 100 శాతం పెట్టుబడులు పోస్కో కు అప్పగిస్తూ మోడీ ప్రభుత్వం ప్రకటించినపుడు, పార్లమెంట్ లో వ్యతిరేకంగా వైసిపి రాష్ట్ర ప్రభుత్వం ఓటింగ్ లో పాల్గొనలేదాని ఆరోపించారు. ఒప్పందం ప్రకారం పోస్కో కంపెనీకి నీరు,విద్యుత్, రోడ్, రైలు,సముద్రమార్గ రవాణాలు కల్పించడంతో పాటు పర్యావరణ అనుమతులు సాధించే బాధ్యతను కూడ విశాఖ స్టీల్ పైనే పెట్టారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన రాష్ట్ర ప్రభుత్వం తో పాటు పనిచేసే కార్మికులు, ఆఫీసర్లు,కాంట్రాక్టు కార్మికులు భాగస్వాములుగా ఉన్న కనీసం సంప్రదింపులు కుడా చేయకుండా మోసం చేసిందని, 2019 సంవత్సరం లో విశాఖ పర్యటన కు వచ్చిన స్టీల్ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కార్మిక సంఘాలతో చర్చించే ఏ నిర్ణయమైనా తీసుకుంటామని వాగ్దానం చేసారు,ఇప్పుడు దానికి భిన్నంగా రహస్య ఒప్పందాన్ని నష్టాల పేరుతో చేశారని, నష్టానికి కారణం స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు లేదు.ముడి సరుకైనా గనులు కొనుగోలుకు ఎక్కువ మోతాదులో ఖర్చులు కావడంతో నష్టం లో ఉంది.సొంత గనులు కేటాయించే అధికారం ఉన్న కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యహరిస్తూ కార్పొరేట్ సంస్థలైన టాటా,జిందాల్ ఉక్కు పరిశ్రమకు గనులు కేటాయింపు లో ఉన్న శ్రద్ధ విశాఖ ఉక్కు పరిశ్రమ పై లేదు. నష్టాల పేరుతో ఉక్కు పరిశ్రమను విశాఖ ఉక్కును ప్రవేటికరణకు పూనుకోవడం దారుణం. ఈ ఒప్పందం తో పోస్కో కు లేదా ఇతర బినామీ సంస్థకు కట్టబెట్టాలని ముందు నుండి బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసిందని స్పష్టమవుతోంది. ఈ చీకటి ఒప్పందం రద్దు అమలైతే 8 శాతం గిరిజనులు పొందుతున్న ఉద్యోగ రిజర్వేషన్ రద్దు అవుతుంది. సాంకేతిక విద్య వంతులైన గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కోల్పోతారు. గిరిజన నిరుద్యోగ సమస్య తీవ్రమౌతాయి. యువత అసాంఘిక కార్యకలాపాలకు బాధితులు అవుతారు.

బాధ్యత కల్గిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు పబ్లిక్ సెక్టార్ ను ప్రవేటికరణ చేస్తామని, వ్యాపారం ప్రభుత్వ బాధ్యత కాదని ప్రకటించడం తో కార్పొరేట్ సంస్థల ప్రతినిధిగా మరోసారి రుజుయయింది. కావున విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ పిలుపు ఇచ్చిన మార్చి 5 రాష్ట్ర బంద్ లో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకర్, సిపిఎం మండల కార్యదర్శి ఎల్.సుందర్ రావు, గిరిజన సంఘంజిల్లా అధ్యక్షుడు పి.లక్కు, నాయకులు చిట్టిబాబు, సత్యనారాయణ, బొజ్జన్న, సూరిబాబు, ప్రసాద్, జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, సీపీఐ మండల కార్యదర్శి కుడా రాధాకృష్ణ, ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కె.రాజశేఖర్, వరహాల బాబు,తదితరులు పాల్గొన్నారు.

---

### కార్పొరేటర్ గా గేదెల లావణ్య ను గెలిపించి
## వార్డులో మహిళల సత్తా నిరూపిద్దాము
### వ్యవసాయశాఖ మార్కెటింగ్ డైరెక్టర్ పిల్లా సత్యవతి



విశాఖపట్నం : కార్పొరేటర్ గా గేదెల లావణ్య ను గెలిపించి వార్డులో మహిళల సత్తా నిరూపిద్దామని విశాఖ జిల్లా వ్యవసాయశాఖ మార్కెటింగ్ డైరెక్టర్ పిల్లా సత్యవతి అన్నారు.శుక్రవారం ఆదర్శనగర్ లో జీవీఎంసీ 17వ వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న లావణ్యకు మద్దతుగా డ్వాక్రా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సత్యవతి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలమేరకు వార్డు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేద్దామని పిలుపు నిచ్చారు. అలాగే వార్డు ప్రజలకు అందుబాటులో వుండే లావణ్యను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో అన్నివర్గాలవారు సంతోషంగా ఉన్నారని,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళితే గెలుపు సునాయాసమన్నారు.ఈ సమావేశంలో వార్డు పరిధిలోని డ్వాక్రా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని లావణ్య గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

---

# విశాఖ పరిపాలనా రాజధాని అన్నారు... అభివృద్ధి ఎక్కడ
## టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్



భీమునిపట్నం : జీవీఎంసీ భీమిలి జోన్ మూడవ వార్డ్ లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ , విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ భరత్, మాజీ శాసన సభ్యులు కొండబాబు భీమిలి జోన్ 1,2,3 మరియు 4వ వార్డులో విస్తృతంగా పర్యటించి రానున్న జి.వి.ఎమ్.సి. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలి పించి, విశాఖపట్నం అభివృద్ధికి నాంది పలకాలని అన్నారు. భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకొని, భారీ ర్యాలీ చేసిన అనంతరం, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాట్లాడుతూ వైసిపి అధికారం లో ఉన్న మంత్రి భీమిలి నియోజక వర్గానికి ఏమి అభివృద్ధి చేశారని ఒక్క పరిశ్రమ కూడా తేలేదని అన్నారు.18 నెలలు క్రితం విశాఖ ను పరిపాలన రాజదాని గా ప్రకటించి న జగన్ ప్రభుత్వం విశాఖ లో ఎక్కడ అభివృద్ధి చేసిందని అన్నారు. ఎన్నికలలో ప్రతి పక్ష పార్టీ అభ్యర్థులను భయ భ్రాంతులకు గురి చేస్తూ వారిచే బలవంతం గా నామినేష నలను ఉపసంహరింప చేస్తున్నదని ఆరోపించారు. అలాగే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్ర ప్రజలకు వాతలు తప్ప అభివృద్ధి లేదని అన్నారు. మీరు జి.వి.ఎమ్.సి. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సభ్యులను గెలిపించినట్లయితే ఇంత వరకు ఉన్న మున్సిపల్ కుళాయిలు బకాయిలు పూర్తిగా రద్దు చేస్తామని, మూసిన అన్నా క్యాంటీన్ లను తెరిపిస్తామని, అందరికి పరిశుభ్రమైన మంచినీరు కుళాయిలు ద్వారా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్వాక్రా సబ్యులకు ఉచిత బ్యాంకు రుణాలు ఇస్తామని హామీలు ఇచ్చారు. ఒకటి రెండు మరియు. మూడు నాలుగు వార్డ ల. పిట్టా శ్రీదేవి సురేష్, గాడు చిన్ని కుమారి లక్ష్మీ, గంటా అప్పలకొండ పాసి నరసింగరావు లను అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కార్యనిర్వాహక కార్యదర్శి కోరాడ రాజబాబు, పాసర్ల ప్రసాద్, గాడు అప్పలనాయుడు, పాసి నర్సింగ రావు, పిట్టా సురేష్, తమ్మిన సూరిబాబు, కాళ్ళ నగేష్, డి.ఏ.ఎన్. రాజు,పిట్టా సురేష్, రవ్వ. వెంకట రావు ,పిల్లా రాజేష్, కె.నాగరాజు కె.ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

---

# అచ్యుతాపురంలో టీడీపీ నిరసన



అచ్యుతాపురం : విశాఖ స్టీల్ ప్లాంటును ప్రవేటీకరణ ఆపాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు.

శుక్రవారం మండల కేంద్ర మైన అచ్యుతా పురం నాలుగు రోడ్ల కూడలిలో టిడిపి నాయ కులు మానవహారంగా ఏర్పడి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అను నినాదం చేస్తూ బంద్ పాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజాన రమేష్కుమార్, టీడీపీ నాయకులు వాసుపల్లి అప్పారావు, కర్రి వెంకట రమణ, నాగేశ్వరరావు, పుర్రె శ్రీను అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# జోరు పెంచిన 31 వ వార్డు టీడీపీ అభ్యర్ధి వానపల్లి..
## ప్రత్యేక ఏజండాతో వార్డులో ప్రచారం..



విశాఖపట్నం : జీవీఎంసీ 31 వ వార్డు టీడీపీ అభ్యర్థి వానపల్లి రవికుమార్ ప్రచారంలో జోరు పెంచారు. ప్రత్యేక ఏజండాతో వార్డు ప్రజానీకాన్ని కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తూ ప్రచారం చేస్తున్నారు. వార్డులో వానపల్లి రవికుమార్ కు విశేష ఆదరణ లభిస్తోంది. ముఖ్యంగా మహిళా ఓటర్ల నుంచి మంచి స్పందన వస్తోంది. గతంలో కార్పొరేటర్ గా ఉన్న సమయంలో రవికుమార్ చేసిన సేవల గురించి చర్చించుకుంటున్నారు.కరోనా విపత్తులో చేసిన అన్నసమరాదన గురించి, పేద విద్యార్థులకు ఫీజులు చెల్లింపు, అనాథ శవాలకు దహనసమస్కారాలు ఇలా అనేక సేవల గురించి వార్డు ప్రజానీకం చర్చించుకుంటున్నారు. వానపల్లి రవికుమార్ గెలుపు తధ్యమని మహిళలు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం31 వ వార్డు పరిధి ఎల్లమ్మతోట,సాకలిపేట, బోడ్డునాయుడుతోట,ఎస్ బి ఐ కోలని, లలితా కోలని, అమరావతి లైన్, పార్క్ రోడ్, అల్లంవారి వీధి, విశ్వనాథం రోడ్, శివాలయం వీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు వానపల్లి రవికుమార్. వార్డు అభివృద్ధికి సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వానపల్లి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వానపల్లి యువసేన సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

---

### వార్డు ప్రజల సమస్యలు తెలుసుకుని
## వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తాను
### 53 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి అయిన నీరుకొండ దివాకర్



విశాఖపట్నం : ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పార్వతి నగర్ లో 53 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి అయిన నీరు కొండ దివాకర్ స్థానిక ప్రజలను కలిసి వార్డు సమస్యలు తెలుసుకుని, వాటి పరి ష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇస్తూ జన సేన సిద్ధాంతాలను ప్రజలకు తెలియచేస్తూ ఇంటింటి ప్రచారం చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు పాల్గొనటం జరిగినది.

---

# శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులు పరిశీలించిన ప్రత్యేకాధికారి





విశాఖపట్నం : జివిఎంసి పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా, స్పెషల్ డ్రైవ్ ప్రత్యేకాధికారి, వి.ఎం.ఆర్.డి.ఎ. అదనపు కమిషనర్ డా. మనజీర్ జిలానీ సామూన్, రెండవ జోన్ పరిధిలో 6వ వార్డు భగవాన్ దాస్ కోలనీలో కార్పొరేషన్ ప్రధాన వైద్యాధికారితో కలసి పర్యటించారు. కోలనీలోని కాలువలలో పూడిక తీత, రోడ్లు తుడవడం, ఇంటినుండి చెత్తను వేరు చేసి సేకరించడం మొదలగు విషయాలను స్వయంగా పరిశీలించి అక్కడ ప్రజలతో ఈ విషయాలపై ముచ్చటించారు. కోలనీలో మంచి నీటి సరఫరా, మరుగు దొడ్ల సదుపాయం, విద్యుత్ శ్శక్తి సదుపాయాల గురుంచి కోలనీ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని జోనల్ కమిషనర్ మరియు ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, రెండవ జోన్ కమిషనర్ రాము, ఇంజనీరింగు అధికారులు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్ స్పెక్టర్, సచివాలయ వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

---

## గెలిపించండి... అభివృద్ధి చేస్తాను : కొణతాల నీలిమా భాస్కర్



అనకాపల్లి : గెలిపించండి అభివృద్ది చేసి చూపిస్తామని, వైసీపీ 80 వ వార్డు కార్పోరేటర్ అభ్యర్థి కొణతాల నీలిమా భాస్కర్ అన్నారు. ఎన్నికల నిబంధనలు అనుసరించి, వార్డు పరిధిలోగల దోబీ కోలనీలో ప్రచారం నిర్వహించారు. కోలనీలో వృత్తిదారులతో కలిసిపోయి, బట్టలు ఇస్త్రీ చేసారు. ఈసందర్భంగా నీలిమా మాట్లాడుతూ కార్పొరేటర్గా తనని గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తామని హామీఇచ్చారు. రజక కార్పోరేషన్ ద్వారా నిధులు రప్పించి వాటిని అర్హులకు అందేలా కృషి చేస్తానన్నారు. విపక్షాల మాయమాటలు నమ్మవద్దని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే సిఎం జగన్ బాటలో పనిచేసి, మరెన్నో సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కృషి చేస్తామన్నారు.

---

## రాచపల్లి, జి.కోడూరులో భూఆక్రమణల ఫిర్యాదుపై విచారణ

మాకవరపాలెం : మండలంలోని రాచపల్లి, జి.కోడూరు గ్రామాల్లో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగినట్లు అందిన ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నామని మాకవర పాలెం తహశీల్దార్ రాణీఅమ్మాజి తెలిపారు. నలుగురు వీఆర్వోలతో పాటు సర్వేయర్లను నియమించి ఈ ప్రక్రియను ప్రారంభించామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు గత నెల 10న సర్వే నెంబరు 737లో 50 ఎకరాల భూమిని, జి.కోడూరులో 770-2, 771-2, 774-3, 773-3ఎ, 775-1, 787-3, 776-1, 789-1, 2, 790, 791-1 సర్వే నంబర్లలో ఉన్న 75 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించినట్టు నర్సీపట్నం సబ్ కలెక్టర్కు, మావరపాలెం తహశీల్దార్ కార్యాలయానికి ఫిర్యాదులు చేశారు.

# ఎన్టీపీసీలో సిఎస్ఆర్ స్టేక్ హెూల్డర్స్ మీట్





పరవాడ : సింహాద్రి సిఎస్ఆర్ స్టేక్హెూల్డర్స్ మీట్‌ను 05.03.2021 న తన పరిపాలనా భవన ప్రాంగణంలో వివిధ సమాజ అభివృద్ధి కార్యకలాపాలను పంచుకునేందుకు నిర్వహించింది, ఇవి చేపట్టబడ్డాయి, ప్రక్రియలో పనిచేస్తున్నాయి మరియు ఎఫ్‌వై 2021-22 యొక్క ప్రణాళికాబద్ధమైన కార్యకలాపాలను ఎన్‌టిపిసి సింహాద్రి సమీప గ్రామాలలో నిర్వహించాయి.ఈ సమావేశానికి ఎన్‌టిపిసి-సింహాద్రి గ్రూప్ జనరల్ మేనేజర్ శ్రీ దివాకర్ కౌశిక్‌తో పాటు ఎన్‌టిపిసి సీనియర్ అధికారులు శ్రీ జి.సి. చౌక్సే, జనరల్ మేనేజర్ (ఓ అండ్ ఎం), ప్రేమ్‌చంద్, హెచ్ఆర్ ఎస్.ఎస్. రావు, ఎజిఎం (ఇఎంజి) హెడ్. సిఎస్ఆర్ వాటాదారులందరినీ సమావేశానికి ఆహ్వానిస్తూ, సివిఆర్ బృందం కోవిడ్ -19 కార్యకలాపాలపై ఒక షార్ట్ మూవీని ప్రదర్శించింది, వీటిని ఎన్‌టిపిసి సింహాద్రి పరిసరాల్లో మరియు గత ఏడాదిలో విశాఖపట్నం కెజిహెచ్ వద్ద చేపట్టారు. ఇంకా వివిధ సిఎస్ఆర్ కార్యకలాపాలపై ప్రదర్శన ఇవ్వబడింది. ఇవి 2020-21లో పూర్తయ్యాయి,పురోగతిలో ఉన్న పనులు మరియు 2021-22 ఆర్థిక సంవత్సరంలో ప్రణాళిక చేయబడిన కార్యకలాపాలు. ఈ సమావేశంలో హేమసుందర్ రావు,ఇఒఆర్ డిపద్మజ, పరవాడ వైద్యాదికారి రంజిత్, వాడ చీపురుపల్లి వైద్యాధికారి కనక అప్పారావు, పరవాడ, సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు,వెన్నెలపాలెం సర్పంచ్ వెన్నల అప్పారావు,కలపాక సర్పంచ్ బొండా కనకారావు,, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాశినాయుడు, నాయుడు పాలెం సర్పంచ్ కూండ్రపు సీతారామయ్య వరలక్ష్మి, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాతముత్యాలు, నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య విభాగాలు జూనియర్ కాలేజెస్-పరవాడ, ఇస్లాంపేట మరియుథానమ్ యొక్క ప్రిన్సిపాల్స్ మరియు పరవాడ మండలంలోని ప్రభుత్వ జడ్ పి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు స్థానిక గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌టిపి సింహాద్రి గ్రూప్ జనరల్ మేనేజర్ దివాకర్ కౌశిక్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఏవైనా అభివృద్ధి కార్యకలాపాల మెరుగుదల మరియు మెరుగుదల కోసం మాత్రమే సమీప గ్రామాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది మరియు సిఎస్ఆర్ విధాన మార్గదర్శకాలను అనుసరించి సిఎస్ఆర్ ఆమోదించిన బడ్జెట్‌లో పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు.

అంతేకాకుండా, పరవాడ మండల సుస్థిర అభివృద్ధి కోసం సంఘాల సహకారంతో సంస్థ తన దీర్ఘకాలిక సిఎస్ఆర్ కార్య కలాపాలను ప్లాన్ చేసే స్పష్టమైన దృష్టిని కలిగి ఉందని ఆయన సంభాషించారు.

## ఈ పని మేము చేయలేం...

# చేతులెత్తేసిన రేషన్ ట్రక్కుల వాహనదారులు

### అధికార పార్టీ నేతల బుజ్జగింపుతో వెనక్కి వచ్చిన నిర్వాహకులు



తహశీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చిన వాహనాలు

గొలుగొండ : మేము ఈ పని చేయలేమంటూ గొలుగొండ మండలానికి చెందిన రేషన్ ట్రక్కుల వాహనదారులు చేతులెత్తేశారు. ఇంటింటికి తిరిగి రేషన్ పంపిణీ చేయడానికి అవస్థలు పడుతున్నా మంటూ శుక్ర వారం గొలుగొండ తహ సిల్దార్ కార్యా లయానికి వారంతా వాహనాలతో వచ్చారు. తహ సిల్దార్‌కు వారు వాహ నాలను అప్పగిస్తున్నా మని, మేము కట్టిన డిపాజిట్లను మాకు ఇచ్చే యాలని వేడు కున్నారు. అయితే ఇంతలో ఏమైందో తెలియని గానీ అధికార పార్టీ నేతలు మాత్రం అక్కడ ప్రత్యక్షమై వారిని బుజ్జగించారు. దీంతో వారు చేసేది లేక మా సమస్యలు చెప్పుకోవడానికి మాత్రమే వచ్చామని మళ్లీ మాట మార్చడం గమనార్హం.



## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణచేస్తే ఊరుకునేది లేదు

# అఖిలపక్ష పార్టీల డిమాండ్



అనకాపల్లి : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా జరిగిన బంద్‌కు తెలుగుదేశం సిపిఎం సిపిఐ జై అనకాపల్లి సేన ప్రజాసంఘాలు బంద్‌లో పాల్గొన్నాయి. నెహ్రూచౌక్ వద్ద ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శాసన మండలి సభ్యులు బుద్ద నాగజగదీష్ జై అనకాపల్లి సేన వ్యవస్థాకులు కొణతాల సీతారాం, సిపిఎం నాయకులు ఎ. బాలకృష్ణ, మళ్ల సత్యనారాయణ, సిపిఐ నాయకులు వైఎన్ బద్రం తదితరులు పాల్గొని, ప్రసంగించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మేయడానికి కేంద్ర ప్రబుత్వం నిర్ణయించడం దుర్మార్గమన్నారు. విజయసాయిరెడ్డి వంటి వైసీపీ నేతలు దొంగ పాదయాత్రలను ప్రజలు నమ్మే పరిస్తితి లేదని ద్వజమెత్తారు. రైతుల పక్షాన కార్మికుల పక్షాన పోరాడతామని హామీ ఇచ్చారు. వెంటనే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణ నిర్ణయాన్ని ఉపసంహ రించుకోవాని డిమాండ్ చేశారు.

లేకుంటే ముందు ముందు ఆందోళన మరింత ఉదృతం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో....

బొట్టా చిన్ని యాదవ్, మాదవ రావు, బెనర్జీ, సూదికొండ మాణిక్యాలరావు, మామిడి చిన్నారావు, బొడ్డేడ మధు, దాడి బుజ్జి షేక్ ఉమ్మర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు బ్యాంకులు మద్యాహ్నాం వరకు మూతపడ్డాయి. ఆర్టీసి బస్సులు 12 గంటల వరకు నిలిపివేసారు. ఎటు వంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

## మళ్ల సురేంద్ర



అనకాపల్లి : తెలుగుదేశంపార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, తెలుగుదేశంపార్టీ నాయకులు మళ్ల సురేంద్ర విజ్ఞప్తి చేసారు. 81 వ వార్డులి తెలుగుదేశంపార్టీ అబ్యర్ధిగా పోటీ చేస్తున్న మళ్ల కృష్ణకుమారికి మద్దతుగా పార్క్ సెంటర్ వేగి వీధి తదితర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు.

ఈసంద్బంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పీలా గోవిందసత్యనారాయణ తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధిని చూసి, ప్రజలు ఓట్లు వేయాలని కోరారు.

22 నెలల వైసీపీ పాలనలో ఎటువంటి అభివద్ధి జరగలేదని, విమర్శించారు. ఓటర్లు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. లేకుంటే ఇబ్బందులు ఎదుర్కొవలసిన పరిస్తితి కొనసాగుతుందన్నారు.

## ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో

# వైసీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ



మాట్లాడుతున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ

కొయ్యూరు : త్వరలో జరగబోయే ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కోరారు. శు క్రవారం కొయ్యూరు. మండలం ఆడాకుల గ్రామంలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో వైసిపి బలపరిచిన ఎంపిటిసి, జెడ్పీటీసీ అభ్యర్థులను అత్యంత మెజార్టీతో గెలిపించాలని సూచించారు. పంచాయతీ పరిధిలో సమస్యలు ఏమైనా ఉంటే నాయకులు వాటిని గుర్తించి తనకు తెలియజేస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అప్పన్న వెంకటరమణ, అప్పన వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షులు గజ్జయదొర, జల్లిబాబులు, బడుగు రమేష్, జెడ్పీటీసీ అభ్యర్థి వారా నూకరాజు, బెజరంగి అప్పారావు, సుధాకర్‌తో పాటు పంచాయతీలో సర్పంచ్, ఎంపిటిసి అభ్యర్థులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## జీడిమామిడి తోటలు దగ్ధం

కొయ్యూరు : కొయ్యూరు గ్రామానికి చెందిన శరభయ్యకు చెందిన సుమారు నాలుగు ఎకరాల జీడిమామిడి తోటలు కాలిపోయాయి. ఈ తోటల ద్వారా ఇతర తోటలకు మంటలు వ్యాపించకుండా వాలంటీర్లు అరవింద్, శివ, రాజు కాపాడారు. జీడితోటల కాలిపోవడంతో సుమారు రూ.50వేల నష్టం జరిగిందని, తనను ఆదుకోవాలని శరభయ్య కోరుతున్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కు కేంద్రం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా

# పాత గాజువాక జంక్షన్‌లో అఖిలపక్ష పార్టీల బంద్ ప్రశాంతం














గాజువాక: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కు కేంద్రం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా పాత గాజువాక జంక్షన్ నందు అఖిలపక్ష పార్టీలు ర్యాలీగా బందును ప్రశాంతంగా నిర్వహించారు.

శుక్రవారం సిపిఐ, సిపిఎం, వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన ఈ బంద్ కార్యక్రమం లో 69 వ వార్డు సిపిఎం కార్పొరేటర్ అభ్యర్థి సిపిఎం సుబ్బారావు, 71 వార్డు సిపిఎం కార్పొరేటర్ అభ్యర్థి ఎం. రాంబాబు, రాష్ట్ర నాయకులు సిహెచ్. నర్సింగ్ రావు, సత్య నారాయణ పాల్గొని మాట్లాడుతూ

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న రాష్ట్ర బంద్ కు సహకరించిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు అన్నారు. మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరసిస్తూ స్టీల్ ప్యాంటు ప్రైవేట్ కరణను నిలుపుదల చేయకపోతే....

పెద్దఎత్తున ఆందోళన చేసి మోడీకి గోరి కడతాం అన్నారు.ార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### విశాఖ స్టీల్ ప్లాంట్ కు మద్దతుగా

# చోడవరంలో మానవహారం




చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మానవహారం నిర్వహిస్తున్న వామపక్షాలు పార్టీ నాయకులు తదితరులు

చోడవరం : విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేయొద్దంటూ సిపిఐ , సిపిఎం, పి డి ఎస్ ఓ, నవయువ సమాఖ్య నాయకులతో పాటు, రైతు సంఘం నాయకులు, చోడవరం ప్రధాన రహదారి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అని, కేంద్ర ప్రభుత్వం తక్షణం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం చేయడం మానుకోవాలని నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు, ఎస్ ఎఫ్ ఐ నాయుడు తదితరులు పాల్గొని మద్దతుగా నిలిచారు.

## 3వ వార్డ్ కార్పొరేట్ అభ్యర్థిని మైలపల్లి భారతి షణ్ముఖరావు ప్రచారం

భీమునిపట్నం : జీవిఎం సి మూడవ వార్డ్ ఎన్నికల్ల ప్రచారంలో భాగంగా భీమిలి జోన్ 3వ వార్డ్ లో అప్పికొండ వీధిలో 3వ వార్డ్. కార్పొరేట్ అభ్యర్థిని మైలపల్లి భారతి షణ్ముఖరావు కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించవసిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో నాయుకులు ఎర్నింటి. అచ్చి బాబు, అప్పికొండ అప్పలనాయుడు, ఎర్ని%శీ%టి.అప్పారావు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, బోనీ సంజీవరావు, సంకురుభుక్త రమేష్, మొకర శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ. కార్పొరేటర్ అభ్యర్థిని గంటా అప్పలకొండ ప్రచారం

భీమునిపట్నం: జీవి ఎంసి భీమిలి జోన్ మూడవ వార్డు తెలుగుదేశం పార్టీ. కార్పొరేటర్ అభ్యర్థిని గంటా అప్పలకొండ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి సముద్ర తీరంలో మత్స్యకారుల దగ్గరకు వెళ్లి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని, మీకు మరింత సేవ చేసుకొనే యోగ్యం కల్పించాలని కోరారు.ఈ కార్య్ర కమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, కాసరపు ఎల్లాజి, వాడమొదలు సత్యారావు, చింతపల్లి నూకరాజు, వాసుపల్లి వంశీ, రాజగిరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరులో రాష్ట్ర బంద్ పాక్షికం

కొయ్యూరు : విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటికరణ చెయడాన్ని నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన బంద్ కొయ్యూరు మండలంలో ప్రశాంతంగా జరిగింది. మండల కేంద్రంలోని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ఆర్టీసీ సర్వీసులు నిలిపివేయడంతో పాటు ప్రైవేటు వాహనాలు కూడా తిరిగి రాకపోవడంతో బంద్ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా వామపక్ష నేతలు పొట్టిక సత్యనారాయణ, సూరిబాబు, అప్పల నాయుడు, నూకరాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజానీకానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనంతగా పెట్రోల్ , డీజిల్ వంటగ్యాస్ ధరలు రోజు రోజుకు పెంచుతుపోతోందని మండిపడ్డారు. నిత్యావసర సరుకుల ధరలు సైతం ఆకాశాన్ని అంటుతుండటంతో మధ్యతరగతి, పేద కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన చెందారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తన నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పకపోతే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు.




ధర్నా చేస్తున్న వామపక్ష పార్టీలు

# పంచాయతీల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోండి



## నర్సీపట్నం రూరల్ సిఐ శ్రీనివాసరావు

గొలుగొండ : ఇటీవల పంచాయతీ సర్పంచ్‌లుగా ఎన్నికైన సర్పంచ్‌లు శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని నర్సీపట్నం రూరల్ సిఐ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సర్పంచ్‌లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో శాంతిభద్రతలు, సంఘవిద్రోహ శక్తులకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై దృష్టిపెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ధనుంజయనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి కోలపర్తి అరుణను గెలిపించండి

## రాజ్యసభ సభ్యులు నరసింహారావు



అనకాపల్లి : జీవీఎంసీ 84 వ వార్డు బిజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి కోలపర్తి అరుణను గెలిపించాలని, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహరావు అన్నారు. శుక్రవారం 84 వార్డు పరిధిలో గల కొప్పాక గ్రామంలో భారతీయ జనతాపార్టీ ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి కోలపర్తి శ్రీను సతీమణి అరుణకు మద్దతుగా జీవీఎల్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తెలుగుదేశం,వైసిపి ఆటంకంగా నిలిచాయని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి ప్రత్యేకంగా స్మార్ట్ సిటీ అమృత పథకం కింద విశాఖ పట్టణం అభివృద్ధి చేయడంలో బిజెపి ముందుందన్నారు. బిజెపి జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే ప్రజలకు మేలైన సేవలు లభిస్తాయన్నారు. పార్టీకి కోలపర్తి శ్రీను చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో...

జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు పరమేశ్వరరావు, చదరం నాగేశ్వరరావు,, కర్రి రామకృష్ణ, భక్త సాయిరాం, తాడి రామకృష్ణ, మంగా ఈశ్వర్, స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# గెలిపించండి ... సమస్యలు పరిష్కరిస్తాం



అనకాపల్లి : జీవీఎంసీ 84 వ వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి పలకా యశోధ, రవి శుక్రవారం ఇంటింట ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు కోరారు. ముందుగా ఎన్నికల ప్రచార వాహనాలను వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ....

రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీకి చెందిన అభ్యర్థులని కార్పొ రేటర్‌గా గెలిపిస్తేనే అభివృద్ధి సంక్షేమం సాధ్యపడు తుంద న్నారు. తాము గెలిచిన వెంటనే వార్డు పరిధిలో సమస్యలను ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ సత్యవతిల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంధ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బ్రెయిలీ పరికరములు అందజేసిన దివిస్ జీఎంఎం.ఎస్.ఎన్




భీమునిపట్నం : ప్రభుత్వ అంద బాలికల ఆశ్రమ పాటశాల లో అన్నే స్మార్ట్ క్లాస్ ప్రోగ్రామ్ దివిస్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు.అన్నీ స్మార్ట్ బ్రెయిలీ పరికరం ను బిట్స్ పిలాని విద్యార్థులు అందుల విద్య కొరకు పరిచయం చేశారు.2018 లో రాంచీ ప్రథమంగా రాజ కృత్ నేత్ర హిన్ మధ్యవిద్యాలయం లో విద్యార్థులకు పరిచయం చేసి వారి యొక్క ఉన్నత విద్యకు ఎంత గానో ఉపయోగ పడుతుందని తెలిపారు. అటువంటి అత్యా దునిక మైన అన్నీ బ్రెయిలీ పరికరములు దివిస్ సి ఎం డి మురళి ఏంతో ప్రాధాన్యత ను తీసుకొని అంద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశంతో ఐదు లక్షలు వెచ్చించి ఈ పాటశాల లో రాష్ట్రంలోనే ప్రపదంగా ఏర్పాటు చేసి ఉపాధ్యాయ లకు మరియు విద్యార్థులకు శిక్షణ ఇప్పిం చుటకై బెంగుళూర్ నుండి కంపెనీ ప్రతినిధిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.ఈ పరికరములను దివిస్ జీ ఎం ఎం.ఎస్.ఎన్ రావు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం మహేశ్వర రెడ్డి కి అందజేశారు.ఈ కార్యక్రమం లో దివిస్ సిఎస్ఆర్ ఆఫీసర్ నాగ రాజు మరియు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికలతో టీడీపీ కథ ముగిసిపోతుంది

నాయుడు తవైకాపా గురించి ఎబిసిడి ఫార్ములా చెప్పారని అయితే అది వారికే వర్తిస్తుందని ఎబిసిడి అంటే ఆల్ బేవర్స్, ఛీటర్స్, డెకాయిట్స్ పార్టీ అని అది టిడిపి అని అన్నారు. చంద్రబాబు సినిమాకు ప్రజలు ముగింపు పలకబోతున్నారని ఈ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు సంకేతాలు ఇచ్చాయని అన్నారు. రానున్న మునిసిపల్, కార్పోరేషన్, జెడ్ పిటిసి, ఎంపిటిసి ఎన్నకలలో 90శాతం వైకాపా కైవసం చేసుకుంటుదని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రబుత్వం ప్రైవేటు పరం చేయాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రబుత్వం పూర్తిగా వ్యతిరేకించిందని ఈ మేరుకు శుక్రవానం నిర్వహించిన బందుకు సంపూర్ణ మద్దత్తు

ప్రకటించిందని అన్నారు. బందులో వైకాపా నాయకులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని, ఆర్టిసి బస్సులు కూడా మద్యాహ్నం వరకు డిపోలకే పరిమితం చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర పభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ప్రధానకి లేఖ వ్రాయడం జరిగిందని అన్నారు.అసెంబ్లీలోనూ తీర్మాణం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖపట్నం పరిపాలనా రాజధాని కాకుండా అడుగడుగునా అడ్డుపడుతూ నగర అభివృద్దిని అవరోదం కల్గిస్తున్న చంద్రబాబు, లోకేశ్ లు విశాఖ ప్రజలను క్షమాపణ చెప్పి ప్రచారం చేసుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖా మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి కన్నబాబు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైకాపా సమన్వయ కర్తలు కేకే రాజు, మల్లా విజయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాన్ (అవంతి) మాట్లాడుతూ.. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయకుండా కేంద్రాన్ని ఒప్పించిన తర్వాత మాత్రమే, బీజేపీ, పవన్ కళ్యాణ్ లు ఓట్లు అడగాలి. కేంద్రాన్ని ఒప్పించకుండా ఏ మొహం పెట్టుకుని మీరు ఓట్లు అడుగుతారు. కేంద్రం మీత ఒత్తిడి తెచ్చి, స్పష్టమైన హామీ వచ్చాకే మీరు ఓట్లు అడిగితే బాగుంటుంది. విభజన హామీల్లో ఇప్పటికీ చాలా పెండింగ్ లో ఉన్నాయి. కడపలో స్టీల్ ప్లాంట్ పెట్టకపోగా.. విశాఖ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తాం అని కేంద్రం మాట్లాడటం కరెక్టు కాదు. లక్షలాది మంది పోరాడి సాధించుకున్న ఫ్యాక్టరీ విశాఖ ఉక్కు. విశాఖ ఉక్కుపై కేంద్రాన్ని అడిగే దమ్మూ, ధైర్యం చంద్రబాబుకు లేదు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్రంతో మాకు అవసరాలు ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి జగన్ గారు లేఖ రాశారు. చంద్రబాబు, లోకేష్ లకు .. మోడీని ప్రశ్నించే ధైర్యం లేదు. మోడీ పేరు చెబితేనే వారు గజగజ వణుకుతున్నారు. ఇక్కడకు వచ్చి మేమేదో లాలూచీపడ్డామని, చీకటి ఒప్పందాలు చేసుకున్నామని అజ్ఞానంతో అవకాలు, చెవాకులు పేలుతున్నారు.

- కేంద్రంలో ఉన్నది బీజేపీనా.. వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వమో కూడా లోకేష్ కు తెలియదు

వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ పూర్తి మద్దతు విశాఖ ఉక్కు కార్మిక సంఘాలకు ఉంది. కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకూ పోరాడతాం.

5- 40 ఏళ్ళ అనుభవం ఉంది, మూడుసార్లు ముఖ్యమంత్రి అని చెప్పుకునే వ్యక్తి ఈరోజు చంద్రబాబు స్థానిక ఎన్నికల ప్రచారం కోసం గల్లీ గల్లీ తిరుగుతున్నాడు. నాయకుడిపై విశ్వసనీయత, నమ్మకం ఉంటే.. ప్రజలు ఓట్లు వేస్తారు. తండ్రీకొడుకులు ఎన్ని సందులు, గొందులు తిరిగినా.. టీడీపీకి ఓట్లు వేయరు.

- జగన్ మోహన్ రెడ్డిగారి బొమ్మే మమ్మల్ని గెలిపిస్తుంది. ఇది మొన్న పంచాయతీల్లో గెలిచి నిరూపించాం. మున్సిపాల్టీలో కూడా అదే నిజం కాబోతుంది.

6- రూ. 80 వేల కోట్లకు పైగా సంక్షేమ కార్యక్రమాలను ఒక్క నయా పైసా అవినీతి లేకుండా వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచింది.

- విశాఖను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దాలన్నదే జగన్ గారి ఆలోచన. విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తే.. బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ లాంటి మెట్రో నగరాలతో పోటీ పడుతుంది.

7- చంద్రబాబుకు విశాఖ ఓట్లు, సీట్లు కావాలి గానీ... ఇక్కడి ప్రజల పట్ల ఆయనకు ప్రేమ, అభిమానం లేదు.

- ముందుగా విశాఖ ప్రజలకు క్షమాపణ చెప్పి.. చంద్రబాబు, లోకేష్ ఓట్లు అడగాలి. టీడీపీపై ఇక్కడి ప్రజలకు ఎంత కోపం, కసి ఉందనేది.. రేపు ఓటింగ్ లో చూపిస్తారు.

- మూడు ప్రాంతాలు బాగుండాలి.. అనుకునే నాయకుడు జగన్ గారు.. కేవలం తన వర్గం, తన ముఠా అభివృద్ధి కోరుకునే వ్యక్తి చంద్రబాబు.

- అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఎలా అయితే ఆపలేరో.. విశాఖను ఎగ్జిక్యూటివ్ రాజధాని కాకుండా చంద్రబాబు అడ్డుకోలేడు.

గొడ్లు కాసుకునే వారు కూడా మాట్లాడని భాష తండ్రీకొడుకులు మాట్లాడుతున్నారుః మంత్రి కన్నబాబులి

మంత్రి కన్నబాబు మాట్లాడుతూ..

1- విశాఖ దేశంలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో ఎదుగుతున్న నగరం. జగన్ గారు స్పష్టమైన ప్రణాళికలు వేసి ఎలాంటి వనరులు, సౌకర్యాలు తీసుకురావాలనే పక్కా ప్రణాళికలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి కారిడార్ వరకూ, శాశ్వతంగా అభివృద్ధి జరిగేలా కార్యక్రమాలు చేస్తున్నారు.

2- విశాఖ ప్రజల్ని ఓటు అడిగే హక్కు చంద్రబాబుకు లేదు. లోకేష్ అమాయకత్వంలో మగ్గుతున్నాడు.

- ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ఇచ్చి జగన్ మోహన్ రెడ్డి గారు ఏం పీకుతాడు.. అని తండ్రీకొడుకులు మాట్లాడుతున్నారు.

- 2019లో మీ దగ్గర నుంచి ఏం పీకారో ప్రజలు చూపించారు. మీ అహంభావాన్ని అప్పుడే పీకేశారు. ఇంకా కొద్దోగొప్పో మిగిలితే.. మొన్న కుప్పంలో పీకేశారు.

- ఉచ్ఛ పోయించండి.. అంటూ గొడ్లు కాసుకునే వారు కూడా మాట్లాడని భాష తండ్రీకొడుకులు మాట్లాడుతున్నారు.

- గత 5 ఏళ్ళు అధికారంలో ఉండి విశాఖ పట్నంకు మీరు ఏం పీకారు. సమ్మిట్ల పేరుతో స్టార్ హొటళ్ళకు మేళ్ళు చేయడం తప్పితే ఏం చేశారు.

3- ప్రభుత్వం ఆస్తి పన్ను పెంచబోతున్నదన్నట్టుగా తండ్రీకొడుకులు మాట్లాడుతున్నారు.. ఇది పచ్చి అబద్ధం.

-ఆస్తి పన్నును సహేతుకంగా మదింపు చేయాలని, విలువ ఆధారితంగా చేయాలని నిర్ణయించి, రూ. 100 పన్ను ఉంటే.. దానికి 15 శాతం దాటకుండా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత 18 నెలల కాలంలో ఒక్క రూపాయి అదనంగా పన్ను వేశామని నిరూపించగలరా..? - పేదలకు 32 లక్షల ఇళ్ళ పట్టాలు, ఇళ్ళు ఇస్తే.. కోర్టులకు వెళ్ళి అడ్డుకోవాలని చూసింది మీరు కాదా..

- చంద్రబాబు గజనీ మాదిరిగా తయారయ్యారు.

# జివియంసి ఎన్నికల్లో మేయర్ పీఠం వైసీపీ కైవసం చేసుకోవడం ఖాయం

## రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి



విశాఖపట్నం : జివియంసి ఎన్నికల్లో మేయర్ పీఠం వైసీపీ కైవసం చేసుకోవడం ఖాయమని రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి అన్నారు. శుక్రవారం పది, పన్నెండు, పదమూడవ వార్డుల్లో వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికలు ఏవైనా విజయం మాత్రం వైసీపీదే అన్నారు.తూర్పు నియోజక వర్గ సమన్వయకర్త అక్కరమానివిజయ నిర్మల మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగు దేశం అరాచకాలను అడ్డుకోవాలంటే వైసీపీ గెలుపు తప్పనిసరన్నారు.తూర్పు నియోజకవర్గ ఎన్నికలమానేజింగ్ కమిటీ సభ్యుడు, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పలనాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయన్నారు.

రాష్ట్రంలో 90 శాతానికి పైగా పంచాయతీల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారులు విజయం సాధించారంటే.. ప్రజలు ఎంతగా వైఎస్ జగన్ పాలనను స్వాగతిస్తున్నారో అర్థమవుతుందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే జీవీఎంసీ ఎన్నికల్లోను పునరావృతమవుతాయని,గ్రేటర్ పీఠంపై వైసీపీ జెండా ఎగురుతుందని అప్పల నాయుడు ఘంటాపథంగా చెప్పారు.జగన్ మోహన్రెడ్డి ప్రభుత్వం అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందచేస్తున్నారని,రామరాజ్యాన్ని ప్రతీకగా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని కొనియాడారు.ఈ ప్రచారంలో వార్డు అభ్యర్థులు జగ్గపల్లి జయ,అక్కరమని రోహిణి,కొల్ల సునీత,ఇతర వార్డు నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని ఫ్యాన్ గుర్తు పై ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# 55వవార్డు ఎన్నికల ప్రచారంలో పాల్గొన కె.కె రాజు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజక వర్గం జీవీఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 55వార్డు అభ్యర్థిని కె.వి.యన్ శశికళ ఆధ్వర్యంలో ఎర్రబెల్లివారి వీది,జోగరావు నగర్,జాషువా నగర్ తదితర ప్రాంతంలో ఎన్నికల ప్రచారం జరిగింది.ఈ ప్రచారంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ద్యేయంగా మన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఇచ్చిన హామీలను నెరవేర్చటమే కాకుండా మరెన్నో కొత్త పథకాలు రూపకల్పన చేసి ప్రజాభిమానాన్ని చురగొన్నారని అన్నారు.ఈ జీవీఎంసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అకండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాశీ విశ్వనాథం ,కె.పి రత్నాకం, నూకరాజు,సొండి సురేష్ 55వార్డు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శానిటరీ నేప్కిన్స్ పంపిణీపై సీఎం జగన్ సమీక్ష

అమరావతి : ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే బాలికలకు ఉచితంగా శానిటరీ నేప్కిన్స్ పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువకుంటున్న 7 నుంచి 12వ తరగతి వరకు విద్యార్థినిలకు శానిటరీ నేప్కిన్స్ పంపిణీపై క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి విద్య, వైద్య, ఆరోగ్యం, మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న 7 నుంచి 12 తరగతి వరకు విద్యార్థినిలకు బ్రాండెడ్ కంపెనీలకు చెందిన శానిటరీ నేప్కిన్స్ ఉచితంగా పంపిణీ చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. బాలికల ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.

మార్చి 8 (మహిళా దినోత్సవం రోజున) ఉచిత శానిటరీ నేప్కిన్స్ పంపిణీ పథకం ప్రారంభం కానున్నట్లు సీఎం జగన్ తెలిపారు. అయితే ఏప్రిల్ 15 నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని సీఎంకు అధికారులు వివరించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి



ప్రతిష్టాత్మకమైన కంపెనీలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కళాశాలలు, గురుకుల పాఠశాలల విద్యార్థినిలకు శానిటరీ నేప్కిన్స్ పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. జూలై 1 నుంచి ప్రతినెలా ఉచితంగా శానిటరీ నేప్కిన్స్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. కాగా నెలకి 10 చొప్పున ఏడాదికి 120 శానిటరీ నేప్కిన్స్ను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. దీని కోసం సుమారు రూ. 41.4 కోట్లు ఖర్చు చేయనుంది.

**తక్కువ ధరకే శానిటరీ నేప్కిన్స్**

గ్రామీణ ప్రాంతాల్లో చేయూత కిరాణా స్టోర్స్ ద్వారాతక్కువ ధరకే శానిటరీ నేప్కిన్స్ అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు. చేయూత స్టోర్స్లో అందుబాటు ధరల్లో బ్రాండెడ్ కంపెనీల శానిటరీ నేప్కిన్స్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. **విద్యార్థినిలకు అత్యుత్తమ శిక్షణ**

విద్యార్థినిలకు పోటీ పరీక్షల కోసం అత్యుత్తమ శిక్షణ అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తెలిపారు. దీనికోసం లాప్టాప్లను వాడుకోవాలన్నారు. అమ్మఒడి పథకంలో లాప్టాప్లు కావాలనుకున్న 9 తరగతి ఆపైన విద్యార్థులకు ఇప్పటికే ఆప్షన్ ఇచ్చామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇస్తున్న కంప్యూటర్స్తో పాటు రెప్యూటెడ్ సంస్థలు (కోచింగ్ ఇనిస్టిట్యూషన్స్) సహకారం తీసుకునే దిశగా ప్రణాళిక రచించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థుల నుంచి ల్యాప్టాప్ల ఆప్షన్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ల్యాప్టాప్ల సహకారంతో కోచింగ్ ఇవ్వాలన్నారు.

# తొలిసారి భేటీ కానున్న మోదీ-బైడెన్

## క్వాడ్ సమావేశంలో వర్చువల్గా కలవనున్న నేతలు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన జో బైడెన్ తొలిసారి.. ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ కానున్నారు. అయితే వర్చువల్గా. త్వరలో ఆస్ట్రేలియా నిర్వహించనున్న క్వాడ్ సమావేశంలో ఆ ఇద్దరు నేతల భేటీ దాదాపు ఖరారైంది. క్వాడ్లోని సభ్యదేశాలైన అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, ఇండియా త్వరలో భేటీ కానున్నట్లు ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మోరిసన్ శుక్రవారం ప్రకటించారు. చైనా ఆధిపత్యాన్ని ఢీకొట్టేందుకు క్వాడ్ గ్రూపును ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఇండో-పసిఫిక్ రీజియన్లో చైనా దూకుడుకు అడ్డుకట్టవేసేందుకు అగ్ర నేతలు ఈ భేటీలో ఏం చర్చించబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది.

ఇటీవల చైనాతో అమెరికా, ఆస్ట్రేలియా దేశాలు కయ్యానికి దిగడం, పలు ద్వైపాక్షిక, వాణిజ్య అంశాల్లో చైనాతో ఆ రెండు దేశాలకు తీవ్రస్థాయిలో విభేదాలు రావడం తెలిసిందే. ఇటీవల సరిహద్దు అంశంలో భారత్-చైనా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో జరగబోయే క్వాడ్ భేటీ ప్రధాన్యత సంతరించుకుంది. ఇండో-పసిఫిక్ ప్రాంతం శాంతి, శ్రేయస్సు, స్థిరత్వం కోసం ఈ నాలుగు దేశాల అధ్యక్షులు నిర్మాణాత్మకంగా కలిసి పని చేస్తారు అని ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మోరిసన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్ల గురించి అమెరికా అధ్యక్షుడు, ఉపాధ్యాక్షురాలితో కొన్ని వారాల క్రితమే చర్చించానన్నారు మోరిసన్.

జో బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ప్రధాని మోదీ ఆయనకు గత నెల 8న ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# 14వవార్డు వైకాపా అభ్యర్థి అనిల్ కుమార్ రాజు కు మద్దతుగా ప్రచారం చేసిన జూపూడి ప్రభాకర్ రావు, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



సీతమ్మధార: మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు 14వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి అనిల్ కుమార్ రాజు కి మద్దత్తు జూపూడి ప్రభాకర్ రావు మరియు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ప్రచారంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అనిల్ కుమార్ రాజు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జివిఎంసి కమిషనర్

- జివిఎంసి కమిషనర్ నాగలక్ష్మి



విశాఖపట్నం : జివిఎంసి కి ఈ నెల 10వ తేదిన జరగబోతున్న వార్డు మెంబర్ల ఎన్నికల నిర్వహణ నిమిత్తం తగు ఏర్పాట్లు జరుగుతున్న తీరుతెన్నులను జివిఎంసి కమిషనర్ నాగలక్ష్మి. ఎస్ సంబంధిత నోడల్ అధికారులు, జోనల్ కమిషనర్లతో కలసి జోనల్ స్థాయిలో పరిశీలన చేపట్టారు.

ఇందులో భాగంగా, ఆమె జోన్ - 5 లో గల 24 వార్డులలో ఎన్నికల నిర్వహణ నిమిత్తం సెయింట్ సోఫియా జూనియర్ కళాశాల/జూబ్లీ ఇంగ్లిష్ మీడియా స్కూలు ఆవరణలో ఏర్పాటు చేయబోతున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లు మరియు 6వజోన్ పరిధిలోగల 20వార్డులకు సంబంధించి బి.హెచ్.ఇ.ఎల్. ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు అధికారులకు చేసారు.

# అప్పన్న ఆలయ నూతన ఈఓ ఎం.వి.సూర్యకళ బాధ్యతలు స్వీకరణ



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నూతన ఈ ఓ గా ఎం.వి.సూర్యకళను నియమిస్తూ సి ఎస్ అదిత్యనాథ్ ఇటీవల ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో శుక్రవారం నాడు సింహగిరి పై బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా అధికా రులు సిబ్బంది నూతన ఈఓ కి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ శాఖా అధికారులతో పలు అంశాలపై చర్చించారు.

# సగర కులానికి తగిన ప్రధాన్యత



*సగర(ఉప్పర)కుల సంఘం విశాఖ సిటి శాఖ గౌరవ అధ్యక్షుడు సాత్రబోయిన చిన్న అప్పారావు నేతృత్వంలో సుమారు 300 వైఎస్సార్ పార్టీలో చేరారు. వైఎస్సార్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ఈ సంఘం నాయకులను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాత్రబోయిన చిన్న అప్పారావు మాట్లాడుతూ తమ కులానికి ఇప్పటి వరకు సరైన గుర్తింపు లేదని సీఎం జగన్ నేతృత్వంలో ని ప్రభుత్వం సగర కులానికి తగిన ప్రధాన్యత కల్పించిందని ఈ విశాఖ గ్రేటర్ ఎన్నికల్లో తమ కులం వైఎస్ఆర్ పార్టీ పూర్తిగా మద్దతు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. సగర (ఉప్పర) కార్పొరేషన్ ఎర్పాటులో తమకు ప్రధాన్యత ఇవ్వడం తమ ఎప్పటికి మరచిపోలేమన్నారు.*









తెలియజేశారు. నన్ను ఆదరించి పార్టీలోకి ఆహ్వానం పలికిన ఎంపీ విజయసాయి రెడ్డి కి, మంత్రులు కురసాల కన్నబాబు, అవంతి శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

తనకు మద్దతుగా వేల సంఖ్యలో నియోజకవర్గం నుండి చిన్నవారి నుండి పెద్దవారి వరకు మహిళలతో కలిసి భారీ ర్యాలీగా విచ్చేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ విజయసాయి రెడ్డి చేతుల మీదగా పార్టీ లో చేరిన వారిలో ఆదిరెడ్డి చలపతిరావు, ఆదిరెడ్డి శ్రీనివాస్, పిల్ల దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com